
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16 ఖమ్మం

శనివారం 5 ఆగస్టు 2017

లక్ష్మీతాయారు అమ్మవారికి విశేష స్నపనం



రామాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్న దృశ్యం

- రామాలయంలో సామూహిక కుంకుమార్చన
- కిక్కిరిసిన భద్రాద్రి ఆలయ ప్రాంగణం
- జిల్లాలోనూ ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

16

గడ్డుకాలం!

వరుణుడు ఊరించి.. ఉసూరుమనిపించాడు.. పదిహేనురోజులుగా ముఖం చాటేశాడు. వాన జాడ కరువైంది.. ఫలితంగా పంట ఎండుతోంది. ఎన్నో ఆశలతో 'సాగు'బాట పట్టిన అన్నదాతకు ఈ ఏడాది నిరాశే మిగులుతోంది. జూన్ నెల, జూలై ప్రథమార్థంలో ఆశించిన మేర వర్షాలు పడటంతో.. రైతులు విస్తారంగా పంటలు వేశారు. కానీ ఆతర్వాత వానల్లేకపోవడంతో మళ్లీ గడ్డు పరిస్థితులెదురవుతున్నాయి. ఇప్పటికే ఇరుజిల్లాల్లో పలు పంటలు వాడిపోగా.. మరో వారం ఇదే పరిస్థితి ఉంటే పత్తి కూడా ఎండిపోయే ప్రమాదం ఉంది.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం/కొత్తగూడెం

సెంటర్‌స్ప్రెడ్‌లో



సత్తుపల్లిలో వడబడిన పత్తి చేలో దిగాలుగా రైతు

- ముఖం చాటేసిన వరుణుడు
- అడపాదడపా చినుకులే.. జాడలేని భారీ వర్షాలు
- ఎండుతున్న పెసర, మొక్కజొన్న
- మున్ముందు పత్తికీ పొంచి ఉన్న ముప్పు
- పలుచోట్ల బీళ్లుగానే పొలాలు
- ఇరుజిల్లాల్లో ఇదే దుస్థితి..



వానలు లేక బీటలు వారిన వరి



మంత్రి తుమ్మలకు

స్వల్ప అస్వస్థత

హైదరాబాద్ ఆస్పత్రిలో చేరిక

పరామర్శించిన పలువురు నేతలు

7

మళ్లీ వెలగనున్న

గ్రామదీపిక

- నాడు రద్దుచేసింది.. నేడు గుర్తించింది..
- గ్రామదీపికలకు వేతనం రూ.మూడు వేలుగా నిర్ణయం

11



రైల్వేపోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

25 కిలోల గంజాయి పట్టివేత

- కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో తరలిస్తుండగా స్వాధీనం
- నాలుగు రోజుల వ్యవధిలో రెండో ఘటన

6

ఉద్దేశపూర్వకంగానే

రుణ అక్రమాలు...

- నిందితులు ఎంతటివారైనా చట్టపరమైన చర్యలు తప్పవు..
- పీడీ యాక్టు అమలు చేస్తాం..
- భవిష్యత్తులోనూ భయపడేలా చర్యలు: కలెక్టర్



11

అక్రమ రుణాల కేసులో...

11 మంది అరెస్టు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కల్లూరు ఏసీపీ, సత్తుపల్లి సీఐ

- పరారీలో మరో ఇద్దరు
- మొత్తం 32మంది నిందితుల గుర్తింపు
- ఐదు బ్యాంకుల్లో అక్రమాల ఆనవాళ్లు
- రుణ గ్రహీతలపైనా కేసులు తప్పవు
- కల్లూరు ఏసీపీ రాజేష్

6

ప్రభుత్వ భూమిని

రాసిచ్చేశారు..!

- అక్రమంగా కట్టబెట్టిన ఓ తహసీల్దార్
- ఐదెకరాలకు పాస్‌పుస్తకాలు
- రహస్యంగా విచారణ నిర్వహిస్తున్న అధికారులు
- తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్, వీఆర్వోపై చర్యలకు రంగం సిద్ధం
- కామేపల్లిలోనూ అక్రమాల లీలలు

ఆన్‌లైన్ రాఖీ



ఏడుని అన్నా చెల్లెళ్ల పండుగ

వేల కి.మీ. దూరంలో ఉన్నా మనసుకు దగ్గరే.. ఖండాంతరాల్లో సైతం అనుబంధాలు పదిలమే.. ఇకపై అన్నా చెల్లెలు ఎక్కడ ఉన్నా ప్రేమ ప్రతీకలు పంపలేకపోతున్నామని ఆలోచించాల్సిన పనిలేదు. ఆన్‌లైన్ మంత్రదండానికి ఈ- కామర్స్ తోడవడంతో ఒక్కక్లిక్‌లో మరిచిపోలేని ఆప్యాయతలు సొంతం చేసుకోవచ్చు. రోజులు, గంటలు ప్రయాణించాల్సిన పనిలేకుండానే, ఫ్లైట్లు, రైళ్లలో ముందస్తు టికెట్ల హైరానా అవసరం లేకుండానే రాఖీపండుగను జరుపుకోవచ్చు. ఇంటర్‌నెట్ వేదికగా ఉన్న పలు ఆన్‌లైన్ షాపింగ్ పోర్టల్‌లు ఇందుకోసం ప్రత్యేక ఏర్పాటు చేశాయి.

-ఆంధ్రజ్యోతి, ఖమ్మం

గతంలో రాఖీపౌర్ణమి వచ్చిందంటే చాలు అక్కా, చెల్లెళ్లు ఒక రోజు ముందుగానే అన్నయ్య దగ్గరకు చేరుకునేవారు. పెళ్లయి మెట్టినింటికి వెళ్లిన వారు కూడా అన్నదమ్ముల ప్రేమ కొరకు కష్టాలకు ఓర్చి సుదూర ప్రాంతాలయిన ముంబై, సూరత్, బెంగుళూరు, హైదరాబాద్‌ల నుంచే కాకుండా విదేశాలలో ఉన్నవారు కూడా సోదరులకు రాఖీ కట్టేందుకు స్వగ్రామం చేరుకునేవారు. అలా వచ్చిన వారితో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం ఏర్పడటంతోపాటు ఊరంతా సందడిగా మారేది. కానీ ప్రస్తుతం ఉద్యోగ, వ్యాపార, వృత్తులదృష్ట్యా సమయం లేకపోవడం వంటి కారణాలతో సంస్కృతి కొంచెం కొంచెం మారిపోతూ వచ్చింది. దగ్గరకు వెళ్లి ఆత్మీయతను పంచుకోవాల్సిన రాఖీపౌర్ణమి రోజున కట్టాల్సిన రాఖీని పోస్టులు, కొరియర్ ద్వారా పంపించేవారు. అది కాస్త ఇప్పుడు ఆన్‌లైన్‌గా మారిపోయింది.

ఒక్క క్లిక్‌తో సోదరుడికి రాఖీ

సుదూరంలో ఉన్న సోదరుడికి రాఖీ పంపాల్సి వస్తే ఎక్కడో ఉన్న షాపునకు వెళ్లి దాన్ని కొనుగోలు చేసి పోస్టు లేదా కొరియర్ చేయాల్సి ఉండేది. కానీ ఒక్క క్షణం ఇంటర్‌నెట్‌లో కూర్చుని.. ఆన్‌లైన్‌లోనే రాఖీని సెలక్ట్ చేసుకుని, దాన్ని ఆన్‌లైన్‌ద్వారా తమ సోదరుడి ఇంటికి ఒక్క క్లిక్‌తో పంపించవచ్చు. అందుకోసం నెట్‌లో బోలెడు వెబ్‌సైట్లు ఉన్నాయి.

మొగ్గుచూపుతున్న ప్రజలు

ప్రజలు కూడా ఆన్‌లైన్ షాపింగ్‌కు అలవాటుపడి పోయారు. అందులో భాగంగానే ఆన్‌లైన్ అనుబంధానికి కూడా అలవాటుపడుతున్నారు. ఎక్కడికో వెళ్లి రాఖీ తీసుకువచ్చి దానిని పోస్టు చేయడం రిస్కుగా భావిస్తున్నారు. ఇంట్లో కూర్చొని ఇంటర్‌నెట్ ఓపెన్ చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో రాఖీని బుక్ చేసి అన్నయ్యలకు, తమ్ముళ్లకు పంపిస్తున్నారు. ఇంటర్‌నెట్‌లో రాఖీలు పంపించే సైట్లు వందల సంఖ్యలో వ్యాపారం చేస్తున్నాయంటే.. వీటి విని యోగం ఎంతగా ఉందో అర్థం చేసుకోవచుఅంతేకాక రాఖీ కొనేందుకు,

ఈ- కామర్స్ తోడుగా అనుబంధాల వేడుక
సుదూరాల్లో ఉన్నా చింతలేదిక..
ఒక్కక్లిక్‌తోనే ఆప్యాయతా.. అనురాగం..

కొన్ని ఆన్‌లైన్ వెబ్‌సైట్‌ల వివరాలు మీకోసం

www.flipkart.com
www.sendrakizoline.com
www. rakisale.com
www.ama_zon.in
www.raki.rediff.com
www. onlinerakhigifts.com
www.snapdeal.com
www. sendrakhis.com



గంటల వ్యవధిలోనే ..

పండుగకు ఇంకా 48 గంటల సమయం కూడాలేదు.. అయినా పర్వాలేదు.. ఆన్‌లైన్‌లో అతి వేగంగా రాఖీలు డెలివరీ చేసే పోర్టల్‌లు ఉన్నాయి. నిర్ధేశించిన రుసుం చెల్లిస్తే చాలు.. ప్రపంచంలో ఎక్కడికైనా రాఖీలు పంపుతామంటున్నాయి ఈ-కామర్స్ సంస్థలు. కళ్లెదుట సోదరుడు లేకున్నా.. రెక్కలు కట్టుకుని ఆప్యాయతను తీసుకెళ్లే ఆన్‌లైన్‌లో లాగిన్ అవ్వండి.. ఒక్క క్లిక్‌తో అనుబంధాలను పదిలపర్చుకోండి.

వీడియో కాలింగ్ ఉందిగా..!!

తమ చేతులతో రాఖీ కట్టలేకపోతున్నామని బాధపడాల్సిన పనిలేకుండా వీడియో కాలింగ్ ఆప్స్ ఉండనే ఉన్నాయి. లైవ్‌లో చూస్తూ ఆశీర్వాదాలు కూడా తీసుకోవచ్చు. దీనికి ఉండాల్సిందల్లా నెట్ బ్యాలెన్సే..

రంగురంగులు.. రకరకాలు

ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకం రాఖీలు తయారవుతాయి. గుజరాత్‌ని 'రాఖీల పుట్టిల్లు' అని అంటారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ రాఖీల తయారీ కేంద్రానికి ప్రసిద్ధి. దాదాపు 40 నుంచి 50 కుటుంబాలు రాఖీల తయారీని ఆధారంగా చేసుకొనే జీవనం సాగిస్తున్నాయి.

- 'రేషం రాఖీ'లకు పంజాబ్ ప్రసిద్ధి. ఈ రాఖీలను రేషం అనే దారంతో తయారు చేస్తారు. ఇవి చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.
- గుజరాత్‌లో 'సిల్వర్ రాఖీ'లు ఎక్కువగా లభిస్తాయి. ఇవి చూడటానికి బ్రాస్‌లేట్‌లానే ఉంటాయి. వీటిలో కుందన్‌లను, రకరకాల రంగురాళ్లను అమర్చుతారు. ఇవి ఎక్కువ కాలం మన్నుతాయి.
- మైసూర్‌లో గంధంతో చేసిన ప్రత్యేక రాఖీలు అమ్ముతారు. గంధపు పరిమళాలు వెదజల్లే ఈ రాఖీలకు అక్కడ భలే గిరాకీ.
- జరీ రాఖీలు ఎక్కువగా దక్షిణ భారతదేశంలో తయారవుతాయి. తీగలకు వెండి, బంగారు వర్ణంలో ఉండే దారాలను చుట్టి ఆకట్టుకునే రీతిలో వీటిని తయారు చేస్తారు.
- తెలుగు రాష్ట్రాల్లో జరీ రాఖీలనే ఎక్కువగా ఇష్టపడుతుంటారు.

ఉచితంగా ఎస్ఎంఎస్‌లు

రాఖీలను పంపలేని వారు సంక్షిప్త ఎస్ఎంఎస్ పంపడానికి వీలుగా పలు రకాల పోర్టల్‌లు అందుబాటులో ఉన్నాయి.

ఉచితంగా ..

అన్నాచెల్లెళ్ల అనురాగం, అనుబంధానికి ప్రతీక రాఖీబంధన్ ఉత్సవం.. సోదరి ప్రేమను చాటే ఈ పండగ ఈనెల ఏడో తేదీన జరుగనుంది. ఈ నేపథ్యంలో విదేశాల్లోని సోదరులకు మీకు నచ్చిన రాఖీని ఉచితంగా బట్వాడా చేయడానికి పలు సంస్థలు ఏర్పాట్లు చేశాయి.

విధి నిర్వహణలో మహిళనని అధైర్యపడలేదు

వాడపల్లి మంజుల, అటవీశాఖ కూసుమంచి రేంజ్ ఆఫీసర్



ఇంటర్వ్యూ Interview

ఆమె ప్రకృతి ప్రేమికురాలు. మొక్కలకేమైనా అయితే విలవిల్లాడుతారు. అందంగా వికసించే పూలు, లతలు పుడమికి అలంకారాలతో పాటు మానవాళికి జీవాన్నిస్తాయంటుంటారు. మొక్కలు నాటి భూమిని హరితవనంలా మారుస్తేనే భవిష్యత్తు.. అంటున్న అటవీశాఖ ఖమ్మంజిల్లా కూసుమంచి రేంజ్ ఆఫీసర్ వాడపాటి మంజులను 'ఆంధ్ర జ్యోతి 'ఆత్మీయంగా పలకరించింది. ఆ ముచ్చట ఆమె మాటల్లోనే..

కూసుమంచి

వ్యవసాయ కుటుంబంలో జన్మించా

మాది వ్యవసాయ ఆధారిత కుటుంబం. అమ్మానాన్నలు వ్యవసాయం చేసి కష్టపడి మమ్మల్ని చదివించారు. బడికి వెళ్లొచ్చాక అప్పుడప్పుడు పొలానికి వెళ్లేదాణ్ని. పచ్చని పొలాలు ఎంతో ఆహ్లాదాన్నిస్తాయి. భూమిని నమ్ముకునే రైతుల కష్టాలను చాలా దగ్గరనుంచి చూశా.

2006లో ఉద్యోగం

పీజీ పూర్తి చేశాను. సివిల్స్ ప్రిపేర్ అవుతుండగా అటవీ శాఖలో ఉద్యోగాల నియామకం నోటిఫికేషన్ పడటంతో అప్లై చేయగానే ఉద్యోగం వచ్చింది. 2006లో భద్రాచలంలో ఫస్ట్ పోస్టింగ్ వచ్చింది. తర్వాత కొత్తగూడెం మండలం రామవరంలో చేశాను. ఇటీవల కూసుమంచికి బదిలీపై వచ్చాను. మావారు రాజశేఖర్ ఇల్లందు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో సీఐగా పనిచేస్తున్నారు. చెల్లెలు గోదావరిఖనిలో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తుంది.

రెండుసార్లు ఉత్తమ ఆవార్డు

విధి నిర్వహణలో అంకితభావతంతో పని చేయడంతో రెండుసార్లు ఉత్తమ ఆవార్డు లభించింది. అడవులను నరికి పోడుభూములుగా మారుస్తుండటంతో దానిని నిలువరించి మొక్కలు నాటించాం. దీంతో 2014లో అటవీశాఖ ద్వారా రాష్ట్రస్థాయి ఉత్తమ ఆవార్డు, 2016లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా హరితమిత్ర ఆవార్డు అందుకున్నాను.

ఇబ్బందులు తలెత్తినా ఎదుర్కొన్నా..

ఉద్యోగ నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాను. అడువులను నరికి పంటలు సాగుచేసుకునేందుకు ప్రయత్నించేవారు. అడ్డుకునేందుకు మహిళను కావడంతో ఒకింత ఇబ్బందిగా ఉండేది. అయినప్పటికీ ధైర్యంగా ఎదుర్కొనేదాణ్ని. ఈక్రమంలో వామపక్షపార్టీల నుంచి పెద్దఎత్తున వత్తిడులు వచ్చేవి. అయినప్పటికి సమర్ధవంతంగా ఎదుర్కొని అడవుల్లో మొక్కలు నాటించా.

ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ ఎంతో ప్రధానం

ఖమ్మం కలెక్టరేట్: 20మంది అంతకంటే ఎక్కువ మంది పనిచేసే సంస్థలకు ఈపీఎఫ్ పథకం వర్తిస్తుంది. అంతకంటే తక్కువ మంది పనిచేసే సంస్థలు ప్రావిడెంట్ ఫండ్ ఆశాఖకు దరఖాస్తుకు చేసుకుని ఈ పథకాన్ని అమలుపరచుకోవచ్చు. సంస్థలో ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ప్రావిడెంట్ పండ్‌లో చేరేందుకు అర్హులు. ప్రావిడెంట్ ఫండ్ సభ్యునిగా నమోదయిన తర్వాత పింఛన్, ఇన్సూరెన్స్ ప్రయోజనకాలకు కూడా అర్హత కలిగి ఉంటుంది. ఏపీఎస్ఈ బోర్డు విభజన తరాత (1,2, 1999) జెన్కోలో గానీ, ట్రాన్స్‌కోలో గానీ, 1999 ఫిబ్రవరి 1 వ తేదీన ఆ తర్వాత కానీ ఉద్యోగంలో చేరిన వారికి ఈపీఎఫ్ 1952 పరిధిలోకి తెస్తూ జెన్కో, ట్రాన్స్‌కో ఉత్తర్వులు జారీ చేశాయి. ఈ ఉత్తర్వులు నేరుగా రిక్రూట్ చేసిన వారికి, చనిపోయిన ఉద్యోగుల కుటుంబీలకుల నుంచి నియమించిన వారికి , కాంట్రాక్టు లేబర్, క్యాజువల్ లేబర్, పూర్వపు క్యాజువల్ లేబర్, గ్రామ ఎలక్ట్రిసీటీ వర్కర్ల నుంచి నియమితులైన వారికి, కన్సాలిడేటెడ్ వేతనంపై కాంట్రాక్టు పద్ధతిలో నియమితులైన వారికి వర్తిస్తాయి.



150 ఏళ్లనాటి అంకమ్మతల్లి ఆలయం

అన్నపురెడ్డిపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురేడ్డిపల్లిలో 150 ఏళ్ల క్రితం నిర్మించిన అంకమ్మతల్లి ఆలయ ఎంతో ప్రశస్త్యమైంది. అమ్మవారు భక్తుల కోర్కులు తీరుస్తూ పూజలందుకుంటోంది. అప్పట్లో గ్రామానికి చెందిన పలగాని చెన్నయ్య సంతానం కోసం అంకమ్మతల్లిని మొక్కుకున్నారు. సంతానం కోసం ప్రార్ధించి లక్క విగ్రహలతో తాటాకుల గుడిని నిర్మించారు. గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగి ఆగుడి దేవతా ముర్తులు కాలిపోయాయి. ఆ సమయంలో గ్రామస్థులంతా విరాళాలు సేకరించి సిమెంట్ విగ్రహాలను పునఃప్రతిష్ఠించారు. ఆ విగ్రహాలుజీర్ణోద్ధరణ స్థితికి చెరడంతో 2011 లో గ్రామానికి చెందిన పర్సా వెంకటేశ్వరావు, దార పుల్లారావు విరాళాలు సేకరించి ఆలయం నిర్మించారు. అప్పటి నుంచి ఏటా మే నెలలో పౌర్ణమి నుంచి ఐదు రోజుల పాటు జాతర నిర్వహిస్తారు. జాతర చివరి రోజు గోపయ్య తిరపతమ్మ కల్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ పూజారిగా కాసాని పుల్లయ్య వ్యవహరిస్తున్నారు.



మినీ లోకం



కాల్ మీ డాడ్ అండ్ మామ్.. డోంట్ యూజ్ టెలుగు.

'చేనేత వస్త్రాలపై తగ్గింపు'

ఖమ్మం సాంస్కృతికం: శనివారం ప్రపంచ చేనేతదినోత్సవం సందర్భంగా చేనేతవస్త్రాలపై 40శాతం తగ్గింపు ఇస్తున్నట్టు టెస్కో ఖమ్మంమేనేజర్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీవరకు చేనేతవస్త్రాల కొనుగోలుపై ఈ తగ్గింపు ఉంటుందన్నారు.

కేసీఆర్ వ్యాఖ్యలపై సీపీఎం ధ్వజం

వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్త ఆందోళన

ఖమ్మం అర్బన్: వ్యాఖ్యలపై సీపీఎం నేతలు భగ్గుమన్నారు. కమ్యూనిస్టులను కించపరిచే విధంగా కేసీఆర్‌చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని బేషరతుగా క్షమాపణచెప్పాలని డిమాండ్‌చేస్తూ.. శుక్రవారం జిల్లా కేంద్రం ఖమ్మం తోపాటు జిల్లావ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించారు. సీపీఎం ఆందోళనలకు సీపీఐ, సీపీఐ (ఎంఎల్) ఎన్డీనేతలు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ లను దహనం చేశారు. ఆందోళనలలో భాగంగా ఎర్ర జెండాలు, ఫ్లెక్సీలు ధరించి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు

ప్రజలే బుద్ధిచెబుతారు.. నున్నా నాగేశ్వరరావు

కమ్యూనిస్టులను నోటికొచ్చినట్లు మాట్లాడిన కేసీఆర్‌కు రానున్న కాలంలో ప్రజలుగుణపాఠం చెపుతారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నున్నా నాగేశ్వరరావు అన్నారు.ఖమ్మంలో నిర్వహించిన ఆందోళనలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ తాను ప్రజాస్వామ్యంలో ఉన్నానన్న సంగతి విస్మరించి దొరలపోకడ పోతున్నారన్నారు. దురహంకారంగా వ్యవహరించిన అనేక మంది నియంతలు కాలగర్భంలో కలిసి పోయారన్నారు. కేసీఆర్‌కూ అదేగతి పడుతుందన్నారు. సీపీఎం జిల్లా నేత యర్రా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు నోటిదురుసు తగదు.. పోటు రంగారావు

బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న సీఎం నీచమైనభాష ప్రయోగించటం శోచనీయమని సీపీఐఎంఎల్ ఎన్డీ రాష్ట్ర సహాయకార్యదర్శి పోటు రంగారావు శుక్ర వారం ఒక ప్రకటనలో ఖండించారు. సీఎం నోటి దురుసుతనం తగ్గించు కోకుంటే రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. మండల, డివిజన్‌కేంద్రాల్లో స్థానిక నేతలు ఆందోళనలు నిర్వహించారు.

'ఓడీఎఫ్' కాకుంటే చర్యలు తప్పవు

వీడియో కాన్ఫరెన్స్‌లో సీడీఎంఏ శ్రీదేవి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీడీఎంఏ శ్రీదేవి

ఖమ్మం కార్పొరేషన్: ఖమ్మంకార్పొరేషన్‌ను ఈ నెల 12వతేదీవరకు బహిరంగ విసర్జనరహిత నగరంగా (ఓడీఎఫ్) మార్చాలని లేకుంటే చర్యలు తప్పవని రాష్ట్ర మునిసిపల్ డైరెక్టర్, కమిషనర్ (సీడీఎంఏ) శ్రీదేవి హెచ్చరించారు. శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ.. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ బి.శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను బహిరంగ విసర్జనరహితంగా తీర్చిదిద్దాలని, లేకుంటే స్వచ్ఛభారత్ కింద వాటికి సంబంధించిన నిధులు ఆగిపోతాయన్నారు. అంతేకాకుండా అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కలిగించాలని, నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మిషనర్‌ను ఆదేశించారు. ఈ నెల 12వతేదీ వరకు లక్ష్యం పూర్తిచేయాలని కోరారు. అలాగే, ఖమ్మంనగరంలో జరుగుతున్న జియోటాగింగ్‌ను త్వరలో పూర్తిచేయాలని సీడీఎంఏ ఆదేశించారు. జియోటాగింగ్ పూర్తయితే భువన్ అప్లికేషన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్ బి.శ్రీనివస్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీలు రాంచందర్, శ్రీనివాస్, రెవెన్యూ విభాగం అధికారి శ్రీనివాస్, శానిటరి ఇన్‌స్పెక్టర్‌లు శంకర్, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ విసర్జనకు వెళితే జరిమానా.. కమిషనర్ శ్రీనివాస్

బహిరంగ విసర్జనకు వెళితే జరిమానా తప్పదని ఖమ్మం మునిసిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన నగరంలోని పలు ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాలకు విసర్జనకు వెళ్లేవారితో మాట్లాడారు. ఖమ్మం నగరాన్ని బహిరంగ విసర్జన రహిత నగరంగా మార్చాలని, వ్యక్తిగత మరుగుదొడ్లను మంజూరు చేస్తున్నాయని కమిషనర్ బి.శ్రీనివాస్ తెలిపారు. మరుగుదొడ్లు ఉన్నప్పటికీ బహిరంగ ప్రదేశాలకు విసర్జనకోసం వెళ్లటంపట్ల కమిషనర్ శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నో నిధులను వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల కోసం వెచ్చిస్తోందని, మరుగుదొడ్లు లేనివారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

● వ్యక్తిగత మరుగుదొడ్లు లేకున్నా.. మరుగుదొడ్డి ఉండి కూడా బహిరంగ ప్రదేశాలకు విసర్జనకు వెళ్లినా జరిమానా విధిస్తామని కార్పొరేషన్ కమిషనర్ శ్రీనివాస్ హెచ్చరించారు. ఖమ్మం నగరం ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ బహిరంగ ప్రదేశాలకు విసర్జనకు వెళ్లడం ఆవేదన కలిగిస్తుందని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కస్తూర్బా పాఠశాలలపై ప్రత్యేకదృష్టి: డీఈవో విజయలక్ష్మీబాయి

ఏన్కూరు: జిల్లాలోని కస్తూర్బా బాలికల పాఠశాలలపై ప్రత్యేకదృష్టి పెట్టామని జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో) విజయలక్ష్మీబాయి అన్నారు. ఏన్కూరులోని కస్తూర్బాపాఠశాలను డీఈవో శుక్రవారం సందర్శించారు. నాణ్యతలేని భోజనం కారణంగా 15మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె పాఠశాలను సందర్శించి.. భోజనం, కూరలను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. అనంతరం డీఈవో విలేకరులతో మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు కస్తూర్బాపాఠశాలలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. హాస్టల్‌తోపాటు వంటలను కూడా శుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శిస్తున్నామన్నారు. విద్యార్థినుల అస్వస్థతకు కలుషితాహారం కారణం కాదని, వారికి భోజనంచేసిన తర్వాత సరిగా జీర్ణం కాకపోవడంతోనే అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న బియ్యాన్ని మార్చి.. వేరేబియ్యాన్ని తెప్పిస్తామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ ఎస్.అజిత, ప్రిన్సిపాల్ వింధ్య పాల్గొన్నారు.



పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో

● కస్తూర్బాపాఠశాలలో శుక్రవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌తోపాటు ఆరోగ్యసిబ్బంది విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు.

ఐటీఐ పరీక్షలకు 142మంది గైర్హాజరు

కేంద్రాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారి విజేత

ఖమ్మంఎడ్యుకేషన్: జిల్లాలో జరుగుతున్న ఐటీఐ పరీక్షల్లో మొత్తం 142మంది విద్యార్థులు శుక్రవారం పరీక్షలకు గైర్హాజరయ్యారు. 1047మందికి గాను 905మంది హాజరుకాగా..142మంది గైర్హాజరయ్యారు. వీరిలో ఉదయం 727మంది 678, మధ్యాహ్నం 320మందికి 227మంది పరీక్షకు హాజరయ్యారు. ఖమ్మంలోని మూడు కేంద్రాలను ఐటీఐ పరీక్షల జిల్లా విజిలెన్స్ అధికారి వేల్పుల విజేత విస్తృతంగా తనిఖీచేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రశాంతవాతావరణంలో పరీక్షలు జరిగేలా ఆయా కేంద్రాల నిర్వాహకులు ఏర్పాటుచేయాలని సూచించారు. విద్యార్థులుకింద కూర్చొని రాయడంతో కొంతఇబ్బంది కలుగుతుందన్నారు. కేంద్రాలవద్ద విజేత ప్రత్యేకంగా కూర్చొని పర్యవేక్షించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లో ఇబ్బందులు కలిగినా తమకు తెలపాలని పేర్కొన్నారు. బయటి వ్యక్తుల్ని కేంద్రాల్లోకి అనుమతించవద్దని అధికారులకు సూచించారు.





కిందకూర్చొని పరీక్షరాస్తున్న విద్యార్థులు .. జిల్లా అధికారులతో చర్చిస్తున్న విజిలెన్స్ అధికారి విజేత

ఆర్యవైశ్యులకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి: వాసు

సత్తుపల్లి రూరల్: ఆర్యవైశ్యులకు కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని సత్తుపల్లి ఆసంఘం అధ్యక్షుడు వనమా వాసు డిమాండ్ చేశారు. శుక్రవారం సత్తుపల్లి పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటుచేస్తే తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు వీలుంటుందన్నారు. జాతీయ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ గుప్తా ఆదేశాలమేరకు సత్తుపల్లిలో సీఎం కేసీఆర్‌కు పోస్ట్ కార్డు ల ద్వారా విజ్ఞప్తులను పంపామన్నారు. ఈకార్యక్రమంలో నగరపంచాయతీ వైస్‌చైర్మన్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

తల్లాడ: మండల పరిధిలోని మల్లవరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ మేడి సీతారాములు దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సీతారాములు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సౌకర్యాల కల్పనకు దత్తతస్వీకర్త శ్రీరామునందన్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కోటగిరి రాధ, దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్ అధ్యక్షుడు డి.అజయ్‌కుమార్, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ మేడి ఇందిర, మాజీ చైర్‌పర్సన్ శ్రీరాముల తిరుపతమ్మ, ఉపాధ్యాయుడు రామకృష్ణ, కోటేశ్వరశర్మ, అనసూయ పాల్గొన్నారు.

సాదాబైనామాల ప్రక్రియ వేగిరం చేయాలి

● కలెక్టర్ లోకేష్ కుమార్



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

సత్తుపల్లిరూరల్ /వేంసూరు: సాదాబైనామాల ప్రక్రియను వేగవంతం చేయాలని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి రెవెన్యూ అధికారులను కలెక్టర్ లోకేష్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాల తహసీల్దార్, రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాదాబైనామాలలో దరఖాస్తులు చేసుకున్న రైతుల సమస్యలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం రైతులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి, దాని ప్రకారం 1బి ని తయారుచేయాలని ఆదేశించారు. సమాచారాన్ని సేకరించేటప్పుడు రైతులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత తహసీల్దార్లపైనే ఉందన్నారు. రైతులకు పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లను రెండునెలల్లోగా అందించనున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటివరకూ జిల్లావ్యాప్తంగా సాదాబైనామాలలో 1.70లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి మండలాల్లో 10వ తేదీలోపు సాదాబైనమాల ప్రక్రియను పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం జారీచేసే కొత్త పాస్‌పుస్తకాలవల్ల రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉంటాయన్నారు. ప్రభుత్వం రైతులకు అందించే ఎకరానికి రూ.8వేలు దుర్వినియోగం కాకుండా లబ్ధిదారులకు నేరుగా చేరుతుందన్నారు. గతంలో 59జీవో కింద డీడీలు తీసి రిజెక్ట్ అయిన వారికి త్వరలోనే డబ్బులు అందజేస్తామన్నారు.

వేంసూరులో: వేంసూరు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కలెక్టర్ సమావేశంలో జిల్లా కలెక్టర్ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ సాదాబైనామాల పనితీరులో వేంసూరు మండలం వెనకబడిందన్నారు. 10వ తేదీలోపు సాదాబైనామాల ప్రక్రియ పూర్తిచేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ లోకేష్ కుమార్‌ను వేంసూరు మండల రైతులు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈసందర్భంగా కొందరు రైతులు సాదాబైనామాలో వేంసూరు మండల రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని, దరఖాస్తులు చేసుకున్న వారివద్ద నుంచి డబ్బులు వసూలుచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ రెవెన్యూ అధికారులు ఎవరైనా అవినీతికి పాల్పడితే వారి వివరాలను తనకు నేరుగా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మూడు సంవత్సరాలుగా పాస్‌పుస్తకాల జారీని నిలిపివేశామన్నారు. రేపల్లెవాడ శ్మశానవాటిక ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. కార్యక్రమంలో జేసీ వినయ్‌కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మొబైల్‌లో సత్తుపల్లి మునిసిపాలిటీ సేవలు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి నగరపంచాయతీ ప్రజలు ఇకనుంచి తమ ఇంటివద్దే అన్ని మునిసిపల్ సేవలు, వాటి వివరాలు పొందవచ్చని, ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ను పట్టణ ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్టు సత్తుపల్లి నగరపంచాయతీ చైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతి శుక్రవారం తెలిపారు. చెత్త నిండటం, వీధిలైట్లు వెలగకపోవడం, మురుగునీరు నిండిపోవడం వంటి సమస్యల పరిష్కారంకోసం ఇకపై మునిసిపాలిటీ కార్యాలయానికి రావలసిన అవసరం లేకుండానే మొబైల్ యాప్‌ద్వారా తమ సమస్యని నమోదు చేసుకోవచ్చన్నారు. సమస్య నమోదు కాగానే ఫిర్యాదుదారుడికి అర్జీ సంఖ్య ఇవ్వబడుతుందని, అనంతరం సంబంధిత అధికారికి సమస్య, ఫిర్యాదుదారుని మొబైల్ నెంబర్ ఎస్ఎంఎస్ ద్వారా అందుతుందన్నారు. ఫిర్యాదు పరిష్కరించబడగానే ఫిర్యాదుదారుడికి సందేశం అందుతుంది. ఇంటిపన్ను, నీటిపన్నులను ఈ మొబైల్ యాప్ ద్వారా ప్రజలు తమ క్రెడిట్, డెబిట్ కార్డులను ఉపయోగించి చెల్లించవచ్చు. యాప్‌ద్వారానే కాకుండా సైట్ ద్వారా కూడా ఎక్కడినుంచైనా పన్నులు చెల్లించవచ్చు.

నకిలీ పాస్‌బుక్‌ల ముఠాను శిక్షించాలని వినతి

వేంసూరు: సాదాబైనామాలు, నకిలీ పాస్ పుస్తకాల అవినీతిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రైతుసంఘం వేంసూరు మండల కమిటీ నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ లోకేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈవినతిపత్రంలో మండలంలో సాదాబైనామాల ప్రక్రియను వేగవంతం చేయాలని పాస్‌బుక్స్ ఇప్పించి సకాలంలో రైతులకు రుణాలు ఇప్పించాలని, నకిలీ పాస్ పుస్తకాల ముఠాలో ఎంత పెద్దవారున్నా కఠినంగా శిక్షించాలని, డబ్బును వెంటనే రికవరీ చేయాలని, విచారణలో బయటకు వస్తున్న నకిలీల పేర్లను ప్రజలకు తెలిసేలా బహిరంగపరచాలని కోరారు.

రెవెన్యూలో అక్రమాలు అరికట్టాలి: బీజేపీ

వేంసూరు: వేంసూరు రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయరాజు అన్నారు. శుక్రవారం వేంసూరు మండలం మర్లపాడులో జరిగిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాదాబైనమాలో రెవెన్యూ అధికారులు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారని, రైతుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ముచ్చనపల్లి కిషోర్, నాయుడు రాములవరావు, సోమేశ్వరరావు, బాలకిష్టారెడ్డి పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలను కేసీఆర్ వెనక్కి తీసుకోవాలి: సీపీఎం



కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

సత్తుపల్లి రూరల్: సీఎం కేసీఆర్ సీపీఎంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కితీసుకోవాలని డిమాండ్‌చేస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గంగారం గ్రామంలో శుక్రవారం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా సీపీఎం మండల కార్యవర్గ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిపక్షాలను గౌరవించలేని కేసీఆర్ వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలపై, నాయకులపై ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యుడు ఐ.సదానందరావు, పి.భాగ్యమ్మ, మహిళా సంఘం నాయకులు పి.ర్యూన్సీ, రమాదేవి. శ్రీను, రాంబాబు, రమేష్, కాకాని శ్రీను పాల్గొన్నారు.

వేంసూరులో: ప్రజాసమస్యలపై అనునిత్యం పోరాటాలు చేస్తున్న కమ్యూనిస్టులపై, మీడియా సంస్థలపై కేసీఆర్ ప్రభుత్వం అవాకులు, చవాకులు పేలడాన్ని సీపీఎం మండల కార్యదర్శి అరవపల్లి గోపాలరావు, చంద్రశేఖర్ ఖండించారు. అనంతరం వేంసూరు ప్రధాన రహదారిలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ నాయకులు గోదా నాగేశ్వరరావు, సత్యనారాయణ, రాజేష్, కిషోర్, వెంకటసాయి పాల్గొన్నారు.

తల్లాడలో: వామపక్షాలు, మీడియానుద్దేశించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తల్లాడలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, నాయకులు తమ్మిశెట్టి శ్రీనివాసరావు, గుంటుపల్లి వెంకటయ్య, ఐనాల రామలింగేశ్వరరావు, చల్లా నాగేశ్వరరావు, షేక్.నన్నేసాహెబ్, ఆదూరి జీవరత్నం, సూరంపల్లి రామారావు పాల్గొన్నారు.

నేడు నాటిన మొక్కలే రేపటి తరాలకు రక్ష: అమీర్



మొక్కనాటుతున్న అమీర్

సత్తుపల్లిరూరల్: నేడు నాటిన మొక్కలే రేపటి తరాలకు రక్ష అని కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అమీర్ అన్నారు. శుక్రవారం సత్తుపల్లి పట్టణంతోపాటు, మండలపరిధిలోని పలుగ్రామాల్లో కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మౌలాలి(గ్రాండ్) ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యుడు, టీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, టీఆర్ఎస్వీ నాయకులు బండి గణేష్‌రెడ్డి, శివ, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

కుర్నవల్లి ఐవోబీలో తనిఖీలు

తల్లాడ: కలెక్టర్ ఆదేశాల మేరకు కుర్నవల్లిలోని ఐవోబీలో శుక్రవారం తహసీల్దార్ జి.శిరీష తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరావు, ప్రసన్నకుమార్, వీఆర్వోలు విజయ్, శ్రీనివాసరావు, ఐవోబీ మేనేజర్ భిక్షు పాల్గొన్నారు.

సినిమాలు

సత్తుపల్లి

● శ్రీనివాస	గౌతమ్‌నంద
● శ్రీబాలాజీ	ఫిదా
● సాయి బాలాజీ	దండుపాళ్యం-2
శ్రీకృష్ణ	మహావంశం

భక్తిభావంతో వరలక్ష్మీ వ్రతాలు



సత్తుపల్లి పట్టణంలోని సరస్వతీ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సత్తుపల్లి రూరల్: శ్రావణశుక్రవారం సందర్భంగా సత్తుపల్లి పట్టణంతోపాటు మండలపరిధిలోని పలు గ్రామాల్లో మహిళలు శుక్రవారం వరలక్ష్మీవ్రతాలు నిర్వహించారు. సత్తుపల్లి పట్టణ శివారులోని సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలతోపాటు అక్షరాభ్యాసం నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో చైతన్య మహిళామండలి సభ్యురాలు డాక్టర్ మట్టా ఆరోగ్యం ఆధ్వర్యంలో మహిళకు పూలు, పండ్లు, చీరలు పంపిణీచేశారు.

కల్లూరులో: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని కల్లూరు మండలంలోని పలు ఆలయాలు, గృహాల్లో మహిళలు శుక్రవారం వరలక్ష్మీవ్రతాలు నిర్వహించారు. శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో కూడా మహిళా భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఎస్‌వీడీ.ప్రసాద్, అర్చకులు కొండకింది రామాచార్యులు, మహిళా భక్తులు రాచమళ్ల కుమారి, గంగుల సీతారావమ్మ, జె.లక్ష్మీప్రసన్న, చింతలపూడి లక్ష్మి, పాల్గొన్నారు.

తల్లాడలో: మండలంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాల్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కుర్నవల్లిలోని వెంకటాచలపతి దేవాలయంలో సామూహికంగా మహిళలు వరలక్ష్మీవ్రతాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ముదివర్తి వరప్రసాదచార్యుల ఆధ్వర్యంలో వ్రతం నిర్వహించారు. కుర్నవల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ అయిలూరి శేషిరెడ్డి, శీలం పకీరమ్మ, పద్మ, అయిలూరి రామలింగమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.



కుర్నవల్లిలో సామూహిక వ్రతాలు

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

ఆక్రమణలో ఎన్నెస్పీ భూములు: రైతుల ఆరోపణ

కల్లూరు: కల్లూరు పరిసర ప్రాంతాల్లో మధిర బ్రాంచ్ కాలువపై ఇరు వైపులా గల ఎన్నెస్పీ భూములను పలువురు వ్యక్తులు ఆక్రమించుకొని వాటిని లక్షల రూపాయలకు క్రయ విక్రయాలు చేస్తున్నారని ఎన్నెస్పీ సమీపాన పట్టా భూములు కలిగిన దళిత రైతులు ఆరోపిస్తున్నారు. ఎన్నెస్పీ భూముల ఆక్రమణపై కొంతమంది దళిత రైతులు శుక్రవారం విలేకరులకు అందించిన సమాచారం ప్రకారం వివరాలు.... స్థానికంగా ఎన్నెస్పీ మధిర బ్రాంచి కాలువపై ప్రభుత్వ జూనియర్ కళాశాల, విద్యుత్ శాఖ కార్యాలయాల సమీపాన ఖాళీగా ఉన్న భూమిని 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని.., ఇంకా మిగిలివున్న భూమిపై కొంతమంది వ్యాపారులు, రాజకీయ నాయకుల కన్ను పండిందని రైతులు దయ్యాల కిషోర్ దత్, పీతమళ్ల పాపారావు, యు.నాగేశ్వరరావు, డి. ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఎన్నెస్పీ కాలువపై ఇరువూపులా గల మిగులు భూమిని ఆక్రమించుకొన్న కొందరు వ్యక్తులు నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించి బ్యాంకులద్వారా రుణాలు కూడా పొందుతున్నారని వారు ఆరోపించారు. ఎన్నెస్పీ మిగులు భూమిని తమ సొంత భూమిగా చూపిస్తూ రెవెన్యూ అధికారులకు తప్పుడు సమాచారం అందిస్తూ సర్వేల పేరుతో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు తెలిపారు. సదరు భూములకు సంబంధించి ఆక్రమణదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిన విషయంలో సంబంధిత అధికారుల పాత్ర ఉందని వారు తెలిపారు. భూముల ఆక్రమణ, క్రయవిక్రయాలపై ఎన్నెస్పీ, రెవెన్యూ అధికారులు స్పందించి భూములు రక్షించాలని రైతులు కోరారు.



ఆక్రమణకు గరైన ఎన్నెస్పీ భూమి, వివరాలు తెలుపుతున్న రైతులు

రజకుల సంక్షేమానికి ప్రాధాన్యం: పాగర్తి

బోనకల్: రజకుల సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక నిధులను కేటాయిస్తోందని ఆసంఘ జిల్లా అధ్యక్షులు పాగర్తి సుధాకర్ తెలిపారు. స్థానిక సాయిబాబా కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన రజక సంఘ డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆసందర్భంగా డిమాండ్ చేశారు. 21వ తేదీన మధిరలో జరగనున్న రజక సంఘ జిల్లా సభను విజయవంతం చేయాలని ఈసందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో రజక సంఘ నాయకులు తమ్మారపు బ్రహ్మయ్య,శ్రీను, సాయిబాబా, సత్యానారాయణ, రాంబాబు, వెంకటేశ్వర్లు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్లలో టీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

కొణిజర్ల: కొణిజర్లలో శుక్రవారం టీఆర్ఎస్ కార్యాలయాన్ని (ఎంపీవర్గం) జిల్లా నాయకుడు దయాకర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రారంభానికి ముందు కొణిజర్లలో కార్యకర్తలతో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్, పోట్ల శ్రీను, వైరా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రాయల పుల్లయ్య, జడ్పీటీసీ తేజావతు సోమ్లానాయక్, తాళ్లూరి చిన్నపుల్లయ్య, ఏఎంసీ డైరక్టర్లు కోసూరి శ్రీను, కొనకంచి మోష, పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనువాసరావు, చింతనిప్పు నరసింహరావు, కిలారు మాదవరావు, గోసు మధు, ఎనుగంటి కృష్ణ, మద్దిని నరేష్, నున్నా రామకృష్ణ, దామా విజయ్, కొచ్చెర్ల బిక్షం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

జిల్లాలో 3.54లక్షల పిల్లలకు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్లు

బోనకల్: జిల్లాలో 3.54లక్షల మంది పిల్లలకు 17వ తేదీనుంచి మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ వేసేందుకు రంగం సిద్ధం చేశామని డిప్యూటీ డీఎండ్‌హెచ్‌వో మాలతి తెలిపారు. బోనకల్ పీహెచ్‌సీలో శుక్రవారం జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 9నెలల నుంచి 15సంవత్సరాల వయస్సు గల పిల్లలకు వ్యాక్సిన్ వేయనునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్టుమోదు నాగేశ్వరావు,జడ్పీటీసీ బాణోతు కొండ, వైద్యాధికారులు రాజేష్, సురేష్,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మధిర: తమకు గౌరవ వేతనం ప్రకటించినందుకు హర్షం వ్యక్తంచేస్తూ వీవోఏల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మధిరలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వీవోఏలకు గౌరవ వేతనం రూ.మూడు వేలు, గ్రామసంఘం నుంచి రూ.రెండువేలు మొత్తం రూ.ఐదువేలు ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పాపారావు పాల్గొన్నారు.

చైనా వస్తువులను బహిష్కరించాలి: బీజేవైఎం

మధిర: బీజేవైఎం ఆధ్వర్యంలో చైనా వస్తువులను బహిష్కరించాలంటూ పట్టణంలో కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు స్వర్ణాకర్, కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు, సంఘం సభ్యులు చైనా వస్తువుల వల్ల దేశానికి కలుగుతున్న అనర్థాలను వివరించారు. ముఖ్యంగా చైనా వస్తువులను ఎందుకు బహిష్కరించాలో 11రకాల కారణాలను తెలియజేశారు. ఈమేరకు ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.

కుర్నవల్లిలో సామూహిక సీమంతాలు

తల్లాడ: మండలంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు, సామూహిక సీమంతాలను ఘనంగా నిర్వహించారు. కుర్నవల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం మూడులో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సర్పంచ్ గంటల రమాదేవి, సూపర్‌వైజర్ సత్యావతి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తల్లాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి, సూపర్‌వైజర్ జగదాంబ పాల్గొన్నారు. మల్లవరం గ్రామంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో సూపర్‌వైజర్ ఎంవీ.జయలక్ష్మి, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కుర్నవల్లిలో సామూహిక సీమంతం నిర్వహిస్తున్న సర్పంచ్

11న గార్లొడ్డులో శ్రీనివాస కల్యాణం

ఏన్కూరు: మండలపరిధిలోని గార్లొడ్డు శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయ ప్రాంగణంలో 11వతేదీన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీనివాస కల్యాణ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం వైభవంగా జరుగుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మికపరిషత్ కో ఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం గార్లొడ్డు దేవాలయాన్ని సందర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమలలో జరిగే కల్యాణాన్ని అక్కడ చూడలేని భక్తుల కోసం ఇక్కడ శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహిస్తున్నామని, పరిసరాల గ్రామాల నుంచి ప్రజలందరూ కుటుంబసమేతంగా ఈకల్యాణాన్ని తిలకించాలని ఆయన కోరారు. ఆరోజు సాయంత్రం ఆరుగంటలకు కల్యాణం జరుగుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో దేవాలయ మేనేజర్ సూర్యప్రకాశరావు, ధార్మికపరిషత్ సభ్యుడు రాములు పాల్గొన్నారు.

వైరాలో జర్నలిస్టుల ర్యాలీ, ధర్నా

వైరా: సీఎం కేసీఆర్ ఒక టీవీ, ఒక పత్రిక పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం వైరాలో జర్నలిస్టులు ర్యాలీ, రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీఎం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గతంలో టీవీ9, ఏబీఎన్ చానళ్లపై నిషేధం విధించిన సీఎం మరోసారి తన నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. నవతెలంగాణ, 10టీవీపై అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. రెవెన్యూ కార్యాలయంలో గిర్దావర్లు వీరయ్య, రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు, మేరుగు కృష్ణ, దాసరి శ్రీనివాసరావు, మేడా సూర్యప్రసాద్, గొల్లమందల విజయ్‌కుమార్, భూక్యా శ్రీనివాసరావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, గద్వాల రవీందర్, సూతకాని శ్రీకాంత్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

బోనకల్: బోనకల్ బోసు బొమ్మ సెంటర్‌లో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనంచేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రజావ్యతిరేక పాలన సాగిస్తోందని ఆరోపించారు. సీఎం తమ స్థాయినిమరిచి ప్రవర్తించడం దారుణమన్నారు. ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు అంకితభావంతో పోరాటం చేస్తున్నారని తెలిపారు. త్వరలోనే ప్రజలకు సీఎంకు బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చింతలచెర్వు కోటేశ్వరావు, జడ్పీటీసీ బాణోతు కొండ, మర్రి తిరుపతిరావు, గుగులోతు పంతు, లక్ష్యాద్రి, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

'యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి'

కల్లూరు: నేటి సమాజంలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సైకిల్‌పై ఓ ప్రభుత్వోపాధ్యాయుడు శుక్రవారం ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విస్తృతంగా కల్లూరులో ప్రచారం నిర్వహించారు. యువత భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలనే ఆశయంతో మండలంలోని చినకోరుకొండి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు గొల్లమందల సురేష్‌కుమార్ ప్రచారం చేశారు.



ప్రచారం నిర్వహిస్తున్నదృశ్యం

సీడ్ మొక్కజొన్న పేరుతో మోసం

● నకిలీ చెక్కులు ఇచ్చి రైతులను ముప్పతిప్పలు పెడుతున్నవైనం ● పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధిత రైతులు

బోనకల్: రైతులను మాయ మాటలతో నమ్మించారు. విత్తనాలు పండిస్తే అధిక డబ్బులు ఇస్తామని ఆశ చూపారు. పెట్టుబడి పెట్టి రైతులతోనే వారి భూములలో సీడ్ మొక్కజొన్న సాగు చేయించారు. పంట దిగుబడి వచ్చిన తరువాత డబ్బులు ఇస్తామని పంటను తీసుకువెళ్లారు. ఆతరువాత డబ్బులు ఇవ్వకుండా ముఖం చాటేయడంతో బాధిత రైతులు లబోదిబోమంటూ శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు విలేకరులకు తమ గోడును విన్నవించుకున్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో బందం హుస్సేన్, బొడ్డుపల్లి పురుషోత్తం, దుగ్గి శ్రీను, బందం వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి నాగేశ్వరావు, బొట్టు రవి, షేక్ జాఫర్, బోయినపల్లి వీరబాబుకు చెందిన 16ఎకరాలలో యాగంటి అగ్రోటెక్ కంపెనీ ప్రతినిధులు సీడ్ మొక్కజొన్న పండించేందుకుగాను ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒక్కో ఎకరానికి పదివేల పెట్టుబడి ఇస్తామని.. దిగుబడితో సంబంధం లేకుండా ఎకరానికి 40 క్వింటాళ్లు చొప్పున క్వింటాకు రూ.1500చొప్పున ఇస్తామని కంపెనీ ప్రతినిధులు చెప్పారు. వారు మాటాలు నమ్మిన రైతులు సీడ్ మొక్కజొన్న సాగు చేశారు. పండిన పంటను 5నెలల క్రితం వారు హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. 16ఎకరాలకు సంబంధించి 327 క్వింటాళ్లు దిగుబడి రాగా అందుకు రైతులకు 4.49లక్షలు రావాల్సి ఉంది. రైతులకు నకిలీ చెక్కులను ఇవ్వగా వాటిని బ్యాంకులో వేస్తే అవి బౌన్స్ అయ్యాయి. డబ్బుల గురించి కంపెనీ ఉన్న సికింద్రాబాద్‌కు వెళ్లి రైతులు అడిగినప్పటికీ వారి దగ్గర నుంచి సరైన సమాధానం లభించకపోవడంతో తాము మోసపోయామని గ్రహించారు. దీంతో బాధిత రైతులు కంపెనీ ఏజెంట్లు లక్ష్మణరావు, కుటుబరావు, రాంబాబు, రాజేష్, సైదులు, చంద్రశేఖర్‌లపై ఫిర్యాదు చేశారు. తమకు న్యాయంచేయాలని రైతులు కోరారు.



ఆదుకోవాలని వేడుకుంటున్న బాధిత రైతులు

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో 25కిలోల గంజాయి పట్టివేత


పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

నాలుగు రోజుల వ్యవధిలో రెండో స్వాధీనం

ఖమ్మం క్రైం: కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో అక్రమంగా రవాణా చేస్తున్న 25 కిలోల గంజాయిని ఖమ్మం రైల్వే పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. గత నెల 31వ తేదీన ఇదే రైలులో 15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణాపై నిఘా వేసిన రైల్వే పోలీసులు ప్రత్యేక బృందాలుగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. రోజువారి తనిఖీల్లో భాగంగా ఖమ్మం జీఆర్పీ ఎస్ఐ బి. రవికుమార్, కానిస్టేబుళ్ల సతీష్,శ్రీనివాస్‌లతో కలిసి కోణార్క్ ఎక్స్ ప్రెస్‌లో తనిఖీ చేస్తుండగా మధిర స్టేషన్ దాటిన తరువాత ఎస్-3 కోచ్‌లో ఉన్న ట్రావెలర్ బ్యాగు, మరొక సూట్‌కేస్ కనిపించింది. వాటిని పరిశీలించగా 25 కిలోల గంజాయి లభించింది. పకడ్బందీగా సీల్ చేసిన ప్యాకెట్లలో ఈ గంజాయిని కనుగొన్నారు. పక్కబోగీలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న హైదర్ నిరంజన్ అలీని అదుపులోకి తీసుకోగా గంజాయి రవాణా చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. గంజాయిని, నిందితుడినిరైల్వే పోలీస్ స్టేషన్‌కు తీసుకు వచ్చారు.

కార్డన్ సెర్చ్ సత్ఫలితాల్నిస్తోంది

● రైల్వే డీఎస్పీ శ్రీనివాస్

గంజాయి అక్రమ రవాణా అడ్డుకునేందుకు రైల్వే డీజీ కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు చేపట్టిన కార్డన్ సెర్చ్ సత్ఫలితాల్నిస్తోందని కాజీపేట డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ అన్నారు. ఖమ్మం రైల్వే పోలీస్ స్టేషన్‌లో సీఐ చంద్రభానుతో కలిసి శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 1'ంచి చేపట్టిన చర్యల ఫలితంగా ఇప్పటి వరకు దాదాపు 100కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఖమ్మం, వరంగల్, కాజీపేటలలో ఈ గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. శుక్రవారం హైదర్ నిరంజన్‌అలీ 25 కిలోల గంజాయిని రవాణా చేస్తుండగా మధిర స్టేషన్ దాటిన తరువాత ఎస్-3 భోగీలో పట్టుకున్నామన్నారు. గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని విచారించగా గాజువాకలో హోటల్‌లో పనిచేస్తుంటానని, బరంపురంలో తక్కువ ధరకు గంజాయిని కొని ముంబాయికి తరలిస్తుంటానని వివరించాడన్నారు. ఈ నేపథ్యంలో రైళ్లలో తనిఖీలు కట్టుదిట్టం చేస్తామన్నారు.

అక్రమ రుణాల కేసులో 11మంది అరెస్టు

● పరారీలో ఇద్దరు నిందితులు
● మరో 19మందిపై త్వరలో విచారణ
● కల్లూరు ఏసీపీ ప్రకటన

సత్తుపల్లి: నకిలీ పాస్‌పుస్తకాలతో రుణాలు పొందిన ఘటనలో శుక్రవారం 11 మంది నిందితులను అరెస్టు చేశామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని కల్లూరు ఏసీపీ బల్లా రాజేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. కాగా మరో 19 మందిపై విచారణ జరపాల్సి ఉందన్నారు. అక్రమాలపై వీరి పాత్ర ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజర్ కోండ్రు ప్రసాద్, అటెండర్ ముత్యాలరావు వారి ఇళ్ల వద్ద, మిగతా 9మందిని సత్తుపల్లిలోని నాగరాజు హోటల్ సమీపంలో అరెస్టు చేసినట్లు తెలిపారు.

అరెస్ట్ అయిన వారు వీరే

అరెస్టయిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముష్టిబండకు చెందిన అడపాప్రవీణ్, ఇదేగ్రామానికి చెందిన కూకలకుంట శ్రీనివాసరావు, దమ్మపేట మండలం కొమ్ముగూడేనికి చెందిన నారపోగు నాగరాజు, దమ్మపేట మండలం రామచంద్రాపురానికి చెందిన మన్నే హరికిషోర్, పెనుబల్లి మండలం ఏరుగట్లకు చెందిన బొంతు వెంకటేశ్వరరావు, సత్తుపల్లికి చెందిన ఎలికే నాగేందర్; సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన కోటమర్తి సుజాతరావు, ముష్టిబండకు చెందిన చేబ్రోలు రామకృష్ణ, సత్తుపల్లికి చెందిన తుర్లపాటి నాగేశ్వరరావు, బ్యాంకు అటెండర్ దుంప ముత్యాలరావులను పోలీసులు అరెస్టు చేశామన్నారు. వీరిపై 420, 465, 466, 468, 471, 472,474, 476, 409, 120(బీ) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీస్టాంప్‌లు, పాస్‌పుస్తకాలు

అయిదు బ్యాంకుల్లో నకిలీ పాస్‌పుస్తకాలు

సత్తుపల్లి ఐవోబీలో నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రుణాలు పొందారంటూ సత్తుపల్లి తహసీల్దార్ దొడ్డే పుల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు ప్రారంభించామని ఏసీపీ రాజేష్ తెలిపారు. ఐవోబీలో పెద్ద సంఖ్యలో నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు బయటపడటంతో సత్తుపల్లిలోని అన్ని బ్యాంకులను తనిఖీ చేసామన్నారు. నకిలీ పుస్తకాలు, పహణీలు, స్టాంపులు తయారు చేయటం, ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసిన వారిని గుర్తించామన్నారు. ఈఅక్రమాల్లో 32 నిందితులను గుర్తించగా మరో 19మందిని విచారించాల్సి ఉందన్నారు. రుణాలు ఇప్పించటంలో నకిలీ, ఫోర్జరీ తదితర నేరాలకు పాల్పడిన వారితో పాటు రుణ గ్రహీతలందరిపైనా కేసులు నమోదు చేస్తామని ఏసీపీ తెలిపారు. ఈ సమావేశంలో సత్తుపల్లి సీఐ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

నకిలీ పాస్‌పుస్తకాల జిరాక్స్‌లు తీసుకున్న అధికారులు

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లిలో గురువారం ప్రత్యేక బృందాలు ఎస్‌బీఐ(ఏడీబీ), ఆంధ్రాబ్యాంకు, యూనియన్‌బ్యాంకులలో బయటపడిన నకిలీ పాస్‌పుస్తకాల ఫైళ్లను జిరాక్స్ తీసుకున్నారు. వారం రోజుల తనిఖీల్లో ఐవోబీ-543, సిండికేట్-127, యూనియన్- 87, ఎస్‌బీఐ(ఏడీబీ)-9, ఆంధ్రాబ్యాంక్-18 చొప్పున నకిలీ పాస్తుకాలతో రుణాలు పొందినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకూ 784 నకిలీ పాస్‌పుస్తకాలను గుర్తించారు. వాటి ఫైళ్ల జిరాక్స్‌లను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ డాక్యూమెంట్ల ద్వారా రుణాలు పొందిన వారిలో ఎక్కువ మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి చెందిన వారని అధికారులు నిర్ధారించారు. సత్తుపల్లితో పాటు నియోజకవర్గంలోని పెనుబల్లి, కల్లూరు, వేంసూరు, తల్లాడ మండలాల్లోని పలు బ్యాంకుల్లో అధికారులు దాడులు చేయనున్నట్లు సమాచారం.

పినపాక తహసీల్దార్

హఠాన్మరణం


ప్రసాదరావు (ఫైల్)

మార్నింగ్ వాక్ చేస్తూ గుండెపోటుతో మృతి

ఉద్యోగోన్నతి వచ్చిన మూడురోజుల్లోనే విషాదం

కొత్తగూడెంక్రైం/పినపాక: ఉద్యోగోన్నతి వచ్చిన మూడురోజుల్లో ఆయన్ను మృత్యువు వెంటాడింది. రెవెన్యూశాఖలో చైన్‌మెన్ స్థాయి నుంచి తహసీల్దార్‌గా ఎదిగారు. వృత్తిలో నిబద్ధతపాటిస్తూ, ఉద్యోగులకు వెన్నుదన్నుగా ఉండే పొన్నెకంటి ప్రసాద రావు(57) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందటం తీవ్ర విషాదాన్ని నింపింది.కొత్తగూడెం రామాంజనేయ కాలనీలో నివాసముండే ప్రసాదరావు ఈ నెల ఒకటిన పినపాక మండల తహసీల్దార్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ముక్కు సూటితనం.... ఎవరికీ నెరవని వైనంతో కిందిస్థాయి ఉద్యోగి నుంచి ప్రతీ ఒక్కరినీ పలకరిస్తూ తనకంటూ ప్రత్యేక ముద్రవేసుకున్నారు. సింగరేణి ప్రకాశం స్టేడియంలో ఉదయం వాకింగ్ చేస్తుండగా గుండెనొప్పితో కుప్పకూలి పోయారు. స్నేహితులు స్థానిక సింగరేణి ప్రధానఆసుపత్రికి తరలించారు. ప్రసాదరావుకు చికిత్స అందిస్తుండగా మృతి చెందారు. ప్రసాదరావుకు భార్య కమలకుమారి, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టరు గోపాల కృష్ణ, పినపాక ఎంపీడీవో రమేష్, సీఐ జయపాల్‌రెడ్డి, ఎస్‌ఐ సతీష్, పలువురు అధికారులు సంతాపం ప్రకటించారు.

ఆస్తి కోసం పన్నాగం

● రక్త సంబంధాన్ని మరచిన బంధువులు
● దొంగ ఆధార్ కార్డు సృష్టి.. పాఠశాల రిజిష్టర్‌లో పేరు మార్పిడి
● తండ్రి అంత్యక్రియలకూ దూరంగా ఉంచిన వైనం
● నారంవారిగూడెంలో దారుణం.. గ్రామస్థుల జోక్యంతో వెలుగులోకి..

అశ్వారావుపేట:బంధువులే.... ఓ కుటుంబానికి వారసుడిని మార్చివేశారు. అతడి పదెకరాలను కాజేసే ప్రయత్నానికి పాల్పడ్డారు. ఈసంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో ఆలస్యంగా వెలుగుచూసింది. గ్రామస్థుల జోక్యంతో సంఘటనపై అసలు వారసుడితో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సంఘటన వెలుగులోకి వచ్చింది. నారంవారిగూడెం కాలనీలో మనుగొండ రాములు(వికలాంగుడు), సత్తెమ్మ దంపతులు. వీరికి నాగరాజు అనే కొడుకు ఉన్నాడు. చిన్నప్పుడే తల్లి సత్తెమ్మ మృతిచెందింది. తండ్రి రాములు అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం రామకృష్ణాపురంలో నివాసముంటున్న అతడి మేనమామ తీసుకెళ్లి పెంచుకుంటున్నాడు. రాములు పేరుతో స.నెం.385లో 10 ఎకరాల భూమి ఉంది. తల్లి చనిపోవడంతో కుమారు మేనమామ ఇంటివద్ద ఉండటం... ఇటీవలే రాములకు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఈనేపథ్యంలో రాములు సోదరి కుటుంబ సభ్యులైన కొందరు అతడిని దమ్మపేట మండలంలోని మొండివర్రెలో ఉంచి చికిత్స చేయించారు. తండ్రి ఎక్కడ ఉన్నది నాగరాజుకు తెలియనివ్వలేదు. ఆరోగ్యం విషమించి రాములు చనిపోయాడు. నాగరాజును పిలిచి మీ తండ్రి వైద్యానికి రూ. నాలుగు లక్షలు ఖర్చు అయ్యిందంటూ బలవంతంగా ప్రామిసరీ నోట్‌పై సంతకం చేయించుకున్నారు. తండ్రి చనిపోతే తల కొరివి పెట్టేందుకు వస్తే అప్పులవాళ్లు నిలదీస్తారు అని బెదిరించి అతడిని గ్రామంలోకి రాకుండా చేశారు. మేనత్త కుటుంబ సభ్యులే రాములకు అంత్యక్రియలు చేశారు. నాగరాజు ఇక్కడ ఉండటం లేదని ప్రచారం చేశారు. అతడి పేరు మీదు ఒక నకిలీ అధార్ కార్డును సృష్టించారు.నారంవారిగూడెం పాఠశాలకు వెళ్లి నాగరాజు స్టడీ సర్టిఫికేట్ కావాలంటూ దరఖాస్తు చేసి, తండ్రి పేరును మార్చి ధృవీకరణ పత్రాన్ని పొందారు.

అడ్డగించిన గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు

ఈ మొత్తం తతంగం వెనుక రాములు పేరిట ఉన్న 10 ఎకరాల భూమిని నాగరాజుకి కాకుండా అదే ఇంటిపేరుతో ఉన్న మేనత్త అల్లుడు మనుగొండ రాంబాబు కుటుంబ సభ్యులు కాజేయాలనే ప్రయత్నంతోనే ఇవన్నీ సృష్టించినట్టు గ్రామస్థులు గుర్తించారు. నాలుగు లక్షలు అప్పు ఉన్నావంటూ తనను బెదిరించడంద్వారా తండ్రి అంత్య క్రియలకు రానీయకుండా రాంబాబు అడ్డుకున్నట్టు నాగరాజు విలేకరుల ఎదుట వాపోయాడు. గ్రామస్థుల సహాయంతో పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. పోలీసుల హెచ్చరికతో రాంబాబు కుటుంబ సభ్యులు దిగి వచ్చి.... గ్రామంలో పెద్దలను ఆశ్రయించారు. వారు పంచాయితీ చేశారు. రాములు పేరుపై ఉన్న పది ఎకరాల భూమిని నాగరాజుకు అప్పగించాలని లేకుంటే పోలీస్ కేసు తప్పదంటూ హెచ్చరిండంతో రాంబాబు వెనక్కు తగ్గి.. అందుకు అంగీకరించాడు.


పాఠశాల రిజిస్టర్‌లో పేర్లు మార్పిడికి యత్నం


బాధితుడు నాగరాజు



నాగరాజు పేరుతో ఏపీలో సృష్టించిన ఆధార్‌కార్డు

ఎస్‌ఐ ఏమంటున్నారంటే..

దీనిపై ఎస్‌ఐ సురేష్‌ను వివరణ కోరగా వారసుడిని మార్చేందుకు ప్రయత్నించారనే విషయమై నారంవారిగూడెం గ్రామస్థులు కొందరు తనను కలిశారు. లిఖితపూర్వకంగా పిర్యాదు ఇవ్వలేదని, ఇస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

జీవితంపై విరక్తితో..

యువకుడి ఆత్మహత్య


శంకర్ మృతదేహం

జూలూరుపాడు: జీవితంపై విరక్తి చెంది ఓయువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగింది. జూలూరుపాడు మండలంలోని మాచినేని పేటతండా పంచాయతీ పరిధిలోని పెద్దతండా గ్రామానికి చెందిన భూక్య శంకర్ (22) కొత్తగూడెంలోని ఓ బారు షాపులో గుమ్మస్తాగా పని చేస్తున్నాడు. కొన్ని రోజులుగా పనికి వెళ్లకుండా తనలో తాను బాధపడుతున్నాడు. తనకు బతకాలని లేదని, జీవితంపై విరక్తి పుడుతుందని చచ్చిపోతానంటూ తల్లి సాల్కీతో అంటుండేవాడు. ఈక్రమంలో యువకుడికి తల్లి ధైర్యం చెప్పింది. అయినా కొడుకు ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. ఈ నెల 3వ తేదీన రాత్రి శంకర్ బయటికి వెళ్లాడు. జేబులో ఉన్న పరుసును తల్లికి ఇచ్చి వెళ్లాడు. అర్ధరాత్రి అయినా ఇంటికి తిరిగిరాక పోవడంతో సాల్కీ బంధువులకు ఈ విషయాన్ని తెలిపింది. శంకర్ కోసం గ్రామంలో మొత్తం వెతికినప్పటికి కన్పించలేదు. శుక్రవారం ఉదయం పంచాయతీ కార్యాలయ సమీపంలో జామాయిల్ తోటలో యువకుడి మృతదేహం లభించింది. పక్కనే పురుగుల మందు డబ్బా ఉంది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు ఎస్ఐ కేసు నమోదు చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	04


సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	08
వందగదుల సదనం	62	21
శ్రీరామ సదనం	18	06
టీటీడీ సదనం	26	16
సౌమిత్రి సదనం	30	11

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

మంత్రి తుమ్మలకు అస్వస్థత

హైదరాబాద్ ఆసుపత్రిలో చేరిక
పరామర్శించిన పలువురు నేతలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి- ఖమ్మం)
రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్‌లోని తన నివాసంలో అస్వస్థతకు గురయ్యారు. రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆయన శనివారం మధ్యాహ్నం అస్వస్థతకు గురవడంతో ఆయనను సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. తుమ్మల ఆరోగ్యం బాగానే ఉందని, రెండు రోజుల చికిత్స అవసరమని యశోద ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు. తుమ్మల అస్వస్థత గురయ్యారన్న తెలుసుకుని.. ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ బుడాన్ బేగ్, టీఆర్ఎస్ నేత పోట్ల నాగేశ్వరరావు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తో పాటు ఇరుజిల్లాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.



తుమ్మల నాగేశ్వరరావును పరామర్శించడానికి వచ్చిన పోచారం, నాయిని, బేగ్, నామా, పోట్ల

ప్రభుత్వ పథకాల్లో 'డబుల్' ప్రతిష్టాత్మకం

- పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి
- వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట నాయకులతో కలిసి పరిశీలన

ఖమ్మం కమాన్‌బజార్: ప్రభుత్వ పథకాల్లో డబుల్‌బెడ్‌రూం పథకం ఎంతో ప్రతిష్టాత్మకమైందని రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట నియోజ కవర్గ ప్రజా ప్రతినిధులు, అదికారులతో ఖమ్మం జిల్లా ఖమ్మంలోని వైఎస్ఆర్ నగర్‌లో నిర్మాణమవుతున్న డబుల్‌బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. డబుల్ ఇళ్ల నిర్మాణంలో ఖమ్మం ఆదర్శంగా నిలుస్తుందని వాటి నమూనాలను ఆధారంగా నర్సంపేటలో నిర్మించునున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వాలు పేదోడి ఇంటి నిర్మాణంలో అనేక అవకతవకలకు పాల్పడ్డారన్నారు. దీంతో ఎక్కడాలేని విధంగా అర్హులైన పేదవారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ప్రభుత్వమే కట్టించి ఇస్తుందన్నారు. ఆయన వెంట వరంగల్ జిల్లాపరిషత్ చైర్మన్ వెంకటనారాయణరావు, నర్సంపేట ఆర్డీవో ఎన్.రవి, కమిషనర్ మల్లిఖార్జున్, పంచాయతీరాజ్ డీఈ నాగరాజు, కార్పొరేటర్లు ఉన్నా రు. ఈకార్యక్రమంలో



ఖమ్మంలో డబుల్ ఇళ్లు పరిశీలిస్తున్నబృందం

ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారా యణ, మేయర్‌పాపాలాల్, ఏఎంసీ చైర్మన్ జి.కృష్ణ, కార్పొరేటర్లు చావా నారాయణరావు, కమర్తపుమురళి, పగడాల నాగరాజు, నాయకులు బీరెడ్డి నాగచంద్రా రెడ్డి, డి.తిరుపతిరావు, పొదిల పాపారావు, చిలకల వెంకటేశ్వర్లు, తిప్పట్ల నర్సింహారావు, సుంకరివెంకన్న, సింహాద్రి, ఆర్అండ్‌బీ డీఈ ధనుంజయ్, డీఈ యుగంధర్, జేఈలు లక్ష్మినారాయణ, పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: ఖమ్మం జిల్లా ఖమ్మంరూరల్ మండలంలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దత్తత గ్రామమైన మద్దులపల్లిలో నూతనంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను శుక్రవారం రాష్ట్ర సివిల్ సప్లయ్ చర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా లబ్దిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం అర్హులైన పేదలందరిని ఆదుకుంటుందని తెలిపారు. గతంలో ఏప్రభుత్వంచేయని విధంగా అనేక సంక్షేమ పథకాలను టీఆర్ఎస్ ప్రభుత్వం చేడుతుందన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు అందించడం టీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ కృష్ణ, మేయర్ పాపాలాల్, బీరెడ్డి నాగచంద్రారెడ్డి పాల్గొన్నారు.

టెట్ ఫలితాల విడుదల


ఖమ్మంఎడ్యుకేషన్: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీఎస్ టెట్- 2017) ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఖమ్మం జిల్లాలో పేపర్-1కు 10,093 మంది హాజరుకాగా 5,962 మంది ఉత్తీర్ణులయ్యారు. 59.07శాతం ఉత్తీర్ణత సాధించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,543మంది హాజరు కాగా 1,218 మంది (47.90శాతం) ఉత్తీర్ణత సాధించారు. పేపర్-2 పేపర్‌సోషల్‌కు ఖమ్మంజిల్లాలో 8,692 మంది హాజరుకాగా 2,049మంది(23.57శాతం) ఉత్తీర్ణత సాధించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 3,770 మంది హాజరుకాగా 830మంది (22.02 శాతం) ఉత్తీర్ణత సాధించారు. గణితం, సైన్సు పేపర్-2 కు ఖమ్మంజిల్లాలో 8,243 మంది హాజరుకాగా 1,788 మంది(21.69శాతం) ఉత్తీర్ణత సాధించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,746 మంది హాజరుకాగా 684 మంది (24.91శాతం) ఉత్తీర్ణత సాధించారు.

నేడు, రేపు విలేకరులకు శిక్షణ తరగతులు

ఖమ్మం కలెక్టరేట్: రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల విలేకరులకు వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాలను శని, ఆదివారాలు నిర్వహించనున్నట్లు మీడియా అకాడమీ కార్యదర్శి బి రాజమౌళి తెలిపారు. ఉదయం 10గంటలకు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఈ శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీనికోసం ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో విలేకరులకు సమాచారాన్ని అందించినట్లు వివరించారు. విలేకరులు తమ పేర్లను ముందుగానే సమాచారశాఖ కార్యాలయంలో నమోదు చేసుకుని శిక్షణ తరగతులకు హాజరై వాటిని సద్వినియోగం చేసుకోవాలని అకాడమీ కార్యదర్శి రాజమౌళి కోరారు.



దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు..
కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall

'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!





ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిన వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా
కానీ గూడులో
లేను

తుదిలో ఉన్నా
కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా
కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? :
కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి

జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



ప్రభుత్వ భూమిని రాసిచ్చేశారు..!

- అక్రమంగా కట్టబెట్టిన ఓ తహసీల్దార్
- ఐదెకరాలకు పాస్‌పుస్తకాలు
- రహస్యంగా విచారణ నిర్వహిస్తున్న అధికారులు
- తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్, వీఆర్వోపై చర్యలకు రంగం సిద్ధం
- కామేపల్లిలోనూ సదరు అధికారి లీలలు



ఖమ్మం కలెక్టరేట్ : అక్రమార్జనే ధ్యేయంగా కొందరు తహసీల్దార్లు విలువైన ప్రభుత్వ భూములను పప్పుబెల్లంలా పంచిపెడుతున్నారు. ప్రభుత్వం వారికి ప్రతినెలా జీతం వేతనాలను అందిస్తున్నా.. ప్రభుత్వ భూములకు కాపలా కాయాల్సింది పోయి అక్రమ మార్గాన కాజేస్తున్నారు. సత్తుపల్లి మండలంలో జరిగిన రుణ కుంభకోణంలో అటు రెవెన్యూ, బ్యాంకు అధికారుల ప్రమేయం ఉందని రుజువైన నేపథ్యంలో.. తాజాగా మరో సంఘటన జిల్లా అధికారులను కుదిపేస్తోంది. అందరూ విస్తుపోయేలా వివరాలు వెలుగులోకి రా నున్నాయి. సాక్ష్యాత్తు కలెక్టర్, జేసీ, రెవెన్యూ అధికారే రంగంలోకి దిగి రహస్యంగా విచారణ నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. ఈ అక్రమం లో ఓ తహసీల్దార్, మరో సబ్‌రిజిస్ట్రార్, వీఆర్వోలపై చర్యలకు రంగం సిద్ధమైనట్టు సమాచారం.

జరిగిందిదీ..

ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలో రాజుపాలెం రెవెన్యూలో సర్వే నెంబర్ 31లో ఐదెకరాల ప్రభుత్వ గ్రామకంఠం భూమి ఉంది. దీనిపై కన్నేసిన ఆ గ్రామస్థుడొకరు అక్కడి తహసీల్దారును సంప్రదించారు. ఇంకేముంది... బేరం కుదుర్చుకున్నారు. అయితే అయ్యప్ప అనే వ్యక్తి తండ్రి పేరుతో తొలుత రికార్డులోకి ఎక్కించారు. ఆ భూమిని వారసత్వంగా సంక్రమిస్తున్నట్టు గ్రామస్థాయి రెవెన్యూ అధికారి, తహసీల్దారు కలిసి మాన్యువల్ పహాణీని అందించారు. ఈ వివరాలతో ఏకంగా మధిర సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిరాటంకంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ తతంగానికి మొత్తంగా ఆ భూమికి అక్షరాలా సుమారు రూ.15లక్షలు చేతులు మారినట్టు సమాచారం.

వెలుగులోకి వచ్చిందిలా..

అక్రమ మార్గాన పట్టాలు పొందిన సదరు యజమాని బ్యాంకులో రుణంకోసం దరఖాస్తు చేశారు. దీంతో ఆయనకు బ్యాంకు రుణం కూడా మంజూరైనట్టు సమాచారం. ఆ సమాచారాన్ని తెలుసుకున్న గ్రామస్థులు అప్పయ్య అనే వ్యక్తికి కనీసం భూమే లేదు ఎలా బ్యాంకు రుణం వస్తుందనే అనుమానంతో ఆరా తీసినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఐదెకరాల ప్రభుత్వ గ్రామకంఠం భూమికి పట్టాలు, టైటిల్ డీడ్లు ఎలా వచ్చాయనేది అనుమానాలకు తావిచ్చింది. ఈ విషయాన్ని అక్కడి తహసీల్దార్‌కు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. కానీ ఆ అక్రమానికి తానే పాల్పడిన సదరు తహసీల్దారు గ్రామస్తులకు సరిచెప్పి పంపించి మండల స్థాయి నాయకుల వద్దకు రాజీకి ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.

జిల్లా రెవెన్యూ అధికారి విచారణ

ఎర్రుపాలెం తహసీల్దార్‌పై గ్రామస్థులు చేసిన ఆరోపణలపై జిల్లా రెవెన్యూ అధికారి రహస్యంగా విచారణ చేపట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో రికార్డులు పరిశీలించడంతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎలా రిజిస్ట్రేషన్ అయిందనే అంశంపై కూడా ఆరా తీసినట్టు సమాచారం. రిజిస్ట్రేషన్ చేసిన ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వ ఖాతాలో వేసే పనిలో జిల్లా అధికారులు నిమగ్నమైనట్టు సమాచారం. ఈ సంఘటనకు బాధ్యులుగా అక్కడి తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్, గ్రామరెవెన్యూ అధికారి (వీఆర్వో)పై సస్పెన్షన్ వేటు వేసేందుకు రంగం సిద్ధమైనట్టు సమాచారం.

కామేపల్లిలోనూ... అక్రమాలు

ప్రస్తుతం ఎర్రుపాలెంలో పనిచేస్తున్న సదరు తహసీల్దార్.. గతంలో తాను పనిచేసిన కామేపల్లిలోనూ ఆమె పనితీరుపై జిల్లా అధికారులు సమగ్రంగా విచారణ నిర్వహిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కామేపల్లి మండలంలో పనిచేస్తున్న సమయంలో అక్రమంగా పాస్‌పుస్తకాలు, టైటిల్‌డీడ్లు మంజూరు చేసినట్టు రుజువైనట్టు సమాచారం. ఇప్పటి వరకు 260కు పైగానే పాసుపుస్తకాలు వెలుగులోకి వచ్చినట్టు సమాచారం. ఇంకా లోతైన విచారణ చేస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం కామేపల్లి మండలంలోని రెవెన్యూ అధికారులను కలెక్టరేట్‌లోకి రప్పించి పూర్వపు తహసీల్దార్ చేసిన నిర్వాకాలపై కలెక్టరేట్‌లోనే రహస్యంగా విచారణ నిర్వహిస్తున్నట్టు సమాచారం.

ఉమ్మడి జిల్లాలోనే అక్రమాలు అధికంగా...

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాసుపుస్తకాలు, టైటిల్‌డీడ్లు మంజూరులో రెవెన్యూ అధికారులు పలు అక్రమాలకు పాల్పడినట్టు తెలుస్తోంది. బయ్యారం, జూలూరుపాడు, పాతఇల్లెందు ప్రాంతాల్లోనూ కుప్పలు తెప్పలుగా పాసుపుస్తకాలు ఇచ్చినట్టు సమాచారం. ఖమ్మంఅర్బన్ మండలంలోనూ ఇదే తంతు సాగుతున్నట్టు సమాచారం. గ్రామస్థాయి అధికారులకు తెలియకుండా విలువైన భూములకు పాసుపుస్తకాలను నిబంధనలకు విరుద్ధంగా అందజేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటనలపై జిల్లా స్థాయి అధికారులు సమగ్రంగా విచారణ నిర్వహిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

ఉద్దేశపూర్వకంగానే రుణ అక్రమాలు

- ఎలాంటివారైనా చర్యలు తప్పవు..
- నిందితులపై పీడీ యాక్టు అమలు చేస్తాం..
- కలెక్టర్ లోకేష్ కుమార్..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సత్తుపల్లి: నకిలీ పాస్‌పుస్తకాల రుణఅక్రమాల్లో నిందితులు ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు ఎవరూ పాల్పడకుండా అవసరమైతే పీడీ యాక్టు కూడా అమలు చేస్తామన్నారు. శుక్రవారం ఆయన సత్తుపల్లిలో తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అక్రమ రుణాల వ్యవహారంలో కొందరు బ్యాంకర్ల పాత్రను కూడా ఉంటుందని అభిప్రాయపడ్డారు. పంట రుణాలు ఇచ్చేందుకు అసలు పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లతో పని లేదని, వెబ్ ల్యాండ్ ఆధారంగా రుణాలు మంజూరు చేయాలని గతంలో అనే పర్యాయాలు బ్యాంకర్లకు సూచించామన్నారు. ఏటా పది శాతం మాత్రమే కొత్త రుణాలు మంజూరవుతాయని, మిగిలినవన్నీ రెన్యూవల్ లోన్స్‌గా ఉంటాయన్నారు. సత్తుపల్లిలో కొన్ని బ్యాంకుల్లో పరిస్థితి చూస్తే 90శాతం పైగా కొత్త రుణాలివ్వటం, అది కూడా వెబ్ ల్యాండ్ పరిశీలించకపోవటం చూస్తే ఉద్దేశ్యపూర్వకంగానే అక్రమాలు జరిగినట్టు స్పష్టమవుతోందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు ఎవరూ పాల్పడకుండా అవసరమైతే పీడీ యాక్టు కూడా అమలు చేస్తామని కలెక్టర్ చెప్పారు. కొన్ని రెవెన్యూ గ్రామాల్లో రికార్డులు ఆన్‌లైన్ కాకపోవటం వల్ల రుణాల మంజూరు సందర్భంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తేగా ఇప్పటికే రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు.ఆన్‌లైన్ కాని రెవెన్యూ గ్రామాల పరిధిలో రెవెన్యూ అధికారుల ధృవీకరణతో రుణాలు ఇప్పిస్తున్నామన్నారు.

సాదాబైనామాలో జిల్లా ప్రథమ స్థానం..

సాదాబైనామా అమల్లోనూ, రెవెన్యూ రికార్డుల ప్యూరిఫికేషన్‌లో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ లోకేష్ కుమార్ చెప్పారు. రెవెన్యూ రికార్డుల అప్‌డేట్ చేయటాన్ని తాము వేగవంతం చేసామన్నారు. నెల రోజుల్లో మొత్తం రికార్డుల అప్‌డేట్ కార్యక్రమం పూర్తి అవుతుందన్నారు. ఇప్పటికే సాదాబైనామా తుది దశకు చేరుకుందన్నారు. రాబోయే రోజుల్లో రైతులందరికీ పాస్‌పోర్టును పోలిన 28 సెక్యూరిటీ ఫీచర్స్‌తో కొత్త టైటిల్‌డీడ్, పాస్‌పుస్తకాలు రైతులకు అందజేయనున్నట్టు స్పష్టం చేశారు.

సత్తుపల్లి మండలం ముందంజ

సదాబైనామా, రికార్డుల నవీకరణలో సత్తుపల్లి మండలం ముందంజలో ఉందని కలెక్టర్ చెప్పారు. వేంసూరు మండలం కొంత వెనుకబడి ఉన్నప్పటికీ.. నెలలో ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సత్తుపల్లి మండలంలో పదో తేదీన నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో సత్తుపల్లి జాయింట్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, సత్తుపల్లి, పెనుబల్లి తహసీల్దార్‌లు దొడ్డే పుల్లయ్య, శ్రీనివాస్‌లున్నారు.

మళ్లీ వెలగనున్న గ్రామదీపిక..!

- గ్రామదీపికలను గుర్తిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు
- నాడు రద్దుచేసింది.. నేడు గుర్తించింది..!
- గౌరవవేతనం రూ.3 వేలుగా నిర్ణయం

ఖమ్మం కమాన్‌బజార్: గ్రామదీపిక వ్యవస్థ అవసరం లేదంటూ రద్దు చేసిన ప్రభుత్వం.. నేడు మళ్లీ గుర్తించింది..! నాడు నయాపైసా వేతనం ఇవ్వని స ర్కారు.. నేడు మూడు వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వనున్నట్టు ప్రకటించిం ది..!! ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడం తో గ్రామదీపికల వ్యవస్థ అధికారికంగా ప ట్టాలెక్కనుంది. ఈ నిర్ణయం వల్ల జిల్లాలోని 18వేల 336మంది గ్రామదీపికలకు లబ్ధిచేకూరనుంది...

ఇదీ వారి పని..

పొదుపు సంఘాలు ఏర్పడిన నాటినుంచి వారి ఆర్థిక లావాదేవీలు, రుణాల విషయాలను గ్రామదీపికలు చక్కబెట్టేవారు. లోన్ ఏవిధంగా చెల్లించాలి..? తదితర అంశాల్లో తమవంతు పాత్ర పోషిస్తూ.. రికార్డులను పై అధికారులకు అందించేవారు. అధికారులు సైతం గ్రామదీపికలపైనే ఆధారపడిన సందర్భాలు ఉన్నాయి. పొదుపు సంఘాలకు అందించే రుణాల్లో 50పైసలు మండల సమాఖ్యకు, 50పైసలు వీవోలకు అందించేవారు. దీన్ని సామాజిక పెట్టుబడి నిధి అంటారు. ఈ నిధి నుంచే ప్రతీ పొదుపు సంఘం ద్వారా 50రూపాయలను గ్రామదీపికలకు గుడ్‌విల్‌కింద అందించే వారు. ఆ విధంగా నెలకు ఐదువందల నుంచి 15వందల వరకు గుడ్‌విల్ కింద అందుకునేవారు. వీరికి ప్రత్యేక వేతనం అంటూ ఉండేది కాదు.

ఆరోపణలతో చెక్..

గ్రామదీపికలపై గతంలో పలు ఆరోపణలు వచ్చాయి. పలువురు గ్రామదీపికలు లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడిన ఉదంతాల నేపథ్యంలో.. 2015 ఏప్రిల్‌లో గ్రామదీపిక వ్యవస్థను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీవోల ద్వారా, గ్రూపు లీడర్ల ద్వారా సంఘాల వ్యవహారాలను చక్కబెట్టుకోవాలని ఆదేశించింది. దీంతో.. గ్రామదీపికల్లో కొంత మంది బ్యాంకుమిత్రలుగా అవగాహ మిత్రగా.. మరికొందరు వీవోల కోరిక మేరకు వారు అందించే డబ్బులు తీసుకుంటూ గ్రామదీపికలుగానే స్వచ్ఛందంగా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం వారు అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటున్న నేపథ్యంలో.. ప్రభుత్వం మళ్లీ వారిని గుర్తించింది. గౌరవవేతనం అందించి మరీ స్పష్టమైన విధులు అప్పగించే విధంగా చర్యలు చేపట్టింది. దీనిపై ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామదీపికలు.. మొత్తం గౌరవ వేతనాన్ని సెర్ప్ నుంచి అందించాలని కోరుకుంటున్నారు.

గౌరవవేతనం సెర్ప్ ద్వారా అందించాలి..

సుశీల, గ్రామదీపికల సంఘం జిల్లా అధ్యక్షురాలు



గ్రామదీపికలకు ప్రభుత్వం అందించనున్న గౌరవ వేతనం పూర్తిగా సెర్ప్ నుంచే అందించాలి. వీవోల నిధులు లేనందున వారితో గ్రామదీపికలకు లింక్ పెట్టే యోచనను విరమించుకోవాలి. గ్రామదీపికలు అందిస్తున్న సేవలకు మూడు వేల రూపాయల గౌరవవేతనం సరిపోదు. ప్రభుత్వం పునరాలోచించాలి.

పదిహేనేళ్ల పోరాటఫలితం..

వసంత, సంఘం నాయకురాలు



పదిహేనేళ్లుగా చాలీచాలని గుడ్‌విల్‌తో జీవితాలను నెట్టుకుంటూ వచ్చాం. ప్రభుత్వం అందించే మూడు వేల రూపాయల కోసం ఎన్నో పోరాటాలు చేశాం. ప్రభుత్వం వద్దన్నా స్వచ్ఛందంగా సేవలు అందించాం. అధికారులు వినియోగించుకుంటున్నారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి.

రూ.10వేల వేతనం ఇవ్వాలి..

శ్రీనివాసరావు, గ్రామదీపికల సంఘం జిల్లా అధ్యక్షుడు



గ్రామదీపికలకు పదివేల రూపాయల గౌరవవేతనం అందించాలి. గతంలో సామాజిక పెట్టుబడి నిధులు ఉండేవి. ఇప్పుడు అవి లేనందున నేరుగా సెర్ప్ ద్వారానే వేతనం అందించాలి. ప్రభుత్వానికి అన్నిరకాలుగా ఉపయోగపడే గ్రామదీపికలకు పదివేల రూపాయల గౌరవవేతనం అందించాలి.

విశ్వబ్రాహ్మణులు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

మధిర టౌన్: రాష్ట్రప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు కల్పించిన రుణ సౌకర్యం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆసంఘం మండల అధ్యక్షుడు బోనాల శంకరాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలివిడత దరఖాస్తుల స్వీకరణకు ఏడోతేదీ ఆఖరని, ఔత్సాహికులైన విశ్వ బ్రాహ్మణులు రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు.

'వైఎస్ విగ్రహాన్ని యధాస్థానంలో ఏర్పాటుచేయాలి'



విగ్రహ స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధ్యక్షుడు సుధీర్‌బాబు

మధిర టౌన్: తొలగించిన వైఎస్సార్ విగ్రహాన్ని యధాస్థానంలో ఏర్పాటుచేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించిన వైఎస్సార్ విగ్రహ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి వైసీపీ వ్యతిరేకం కాదని కావాలనే విగ్రహం తొలగిస్తే మాత్రం సహించమన్నారు. రోడ్డు విస్తరణ పూర్తయిన తర్వాత ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా అదే కూడలిలో వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, మధిర మండల అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, నాయకులు దేవంబొట్ల శ్రీనివాస్, భరత్, రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

ముర్రుపాలతో బిడ్డకు ఆరోగ్యం



జమలాపురంలో తల్లిపాలవారోత్సవాల దృశ్యం

జమలాపురం: పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలను పట్టిస్తే పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడరని ఐసీడీఎస్ సుపర్‌వైజర్ కృష్ణ తెలిపారు.శుక్రవారం జమలాపురం గ్రామంలో అంగన్‌వాడీ అధ్వర్యంలో బాలింతలు, గర్భిణులు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించి జాగ్రత్తలు వివరించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం రత్నమాలసాయిరెడ్డి, లక్ష్మీ అంతోనమ్మ ఆశా వర్కర్లు సునీత నాగమణి పాల్గొన్నారు.

ట్యాంకుబండ్ ఈ ఏడాదైనా అందుబాటులోకి వచ్చేనా..!

● ఆశగా ఎదురుచూస్తున్న ప్రజలు

మధిర టౌన్: మధిర పట్టణ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ట్యాంకు బండ్ ఈసంవత్సరమైనా పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేనా అనే ప్రజలు ఎదురుచూస్తున్నారు. మిషన్ కాకతీయ రెండోదశలో మధిర ఊరచెరువును ట్యాంకుబండ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.నాలుగు కోట్లు మంజూరుచేసింది. గత సంవత్సరం టెండర్ల ప్రక్రియ పూర్తిచేసుకొని పనులు మొదలుపెట్టిన వారంరోజులకే భారీ వర్షం కురిసి ఒక్కరాత్రే చెరువు నిండటంతో పూడికతీత పనులు నిలిచిపోయాయి. తిరిగి ఈ సంవత్సరం ఫిబ్రవరిలో చెరువులో ఉన్న నీటిని తొలగించి దాదాపు 80శాతం పూడిక తీత పనులు పూర్తిచేశారు. చెరువుకట్టను ట్యాంకుబండ్‌గా విస్తరించేందుకు చేపట్టిన పనులు దాదాపు పూర్తయ్యాయి. సైకిల్‌ట్రాక్, వాకింగ్‌ట్రాక్ పనులు కూడా చాలావరకు పూర్తిచేశారు. బతుకమ్మఘాట్ నిర్మాణం, కాంక్రీట్ పనులు పూర్తికాగా టైల్స్ వేసే పనులు మిగిలిపోయాయి. ఇక ట్యాంకుబండ్‌పై పచ్చికను ఏర్పాటుచేయటం, ప్రజలు కూర్చునేందుకు బెంచీలు, హట్స్, వాకింగ్ టైల్స్ పనులు చేపట్టాల్సి ఉంది. అధికారులు పనులపై శ్రద్ధ పెట్టి త్వరితగతిన పూర్తిచేస్తే మధిర ప్రజలు వేసవికాలం ట్యాంకుబండ్‌పై సేదతీరేందుకు అవకాశం ఉంటుంది.



చెరువుకట్ట పనుల దృశ్యం, బతుకమ్మఘాట్ నిర్మిస్తున్న దృశ్యం, నిండుతున్న చెరువు

కేసీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా సీపీఎం ఆందోళన

మధిర రూరల్: కమ్యూనిస్టులపై సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం మధిరలో సీపీఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. మధిరలోని ఆర్‌వీకాంప్లెక్స్ సెంటర్లో సీపీఎం నాయకులు, కార్యకర్తలు రాస్తారోకోచేసి సీఎం దిష్టిబొమ్మను దహనంచేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్నుద్దేశించి సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు పాపినేని రాంనర్సయ్య, మందా సైదులు మాట్లాడారు. అధికారగర్వంతో సీఎం కేసీఆర్ విర్రవీగుతున్నారని ప్రజలు ఆయనకు గుణపాఠం చెప్పటం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు శీలం నర్సింహారావు, దిరిశాల వినోద, టి.రాధాకృష్ణ, మండవ కృష్ణారావు, ఆవుల శ్రీను పాల్గొన్నారు.

చింతకానిలో: ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతలా వ్యవహరిస్తూ అధికార దాహంతో మాట్లాడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి మడుపల్లి గోపాల్‌రావు మండిపడ్డారు. మండల కేంద్రంలో శుక్రవారం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనంచేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వత్సవాయి జానికిరాములు, తోటకూరి వెంకటనర్సయ్య,గడ్డం కోటేశ్వరావు,మద్దిన్ని బసవయ్య పాల్గొన్నారు.



మధిర, ఎర్రుపాలెంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం: రాష్ట్ర ప్రజలను సీఎం కేసీఆర్ మోసంచేస్తున్నారని సీపీఎం నాయకులు విమర్శించారు. శుక్రవారం రైల్వేస్టేషన్ సమీపంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, బేతి శ్రీనివాసరావు, సగ్గుర్తి సంజీవరావు, దోమందుల వీరయ్య, జోగయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

సకాలంలో బస్‌సర్వీసులు ఏర్పాటుచేయాలని ఎస్‌ఎఫ్‌ఐ ధర్నా

మధిర: సకాలంలో బస్‌సర్వీసులు నడపాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం మధిర బస్‌డిపో ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చింతల రమేష్ మాట్లాడుతూ మధిర చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుంచి అనేకమంది విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వస్తుంటారని, సకాలంలో బస్సులు నడపకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదనంగా విద్యార్థులకోసం బస్సులను ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. వన్‌టౌన్ నుంచి విద్యార్థులు ర్యాలీగా ప్రదర్శన నిర్వహించి ఆర్‌ఓబీ మీదుగా టుటౌన్‌లోని బస్‌డిపో వద్దకు చేరుకొని ధర్నా చేశారు. అనంతరం డిపో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు వి.మధు, కోటి, కళ్యాణ్, శివ, లావణ్య, మౌనిక, అశోక్, మహేష్ పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

నకిలీ పట్టాదారు పాస్‌పుస్తకాలు ఏరివేతకు రంగం సిద్ధం

ఖాతాలను పరిశీలిస్తున్న అధికారులు

చింతకాని: మండలంలో నకిలీ పట్టాదారు పాస్‌పుస్తకాలతో రుణాలు పొందిన అక్రమార్కుల భరతం పట్టేందుకు అధికారులు రంగం సిద్ధంచేశారు. మండల కేంద్రంలోని చింతకాని ఏపీజీవీబీ బ్యాంకులో శుక్రవారం తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావు సోదాలు చేపట్టారు. ఈసందర్భంగా బ్యాంకులో పట్టాదారు పాసుపుస్తకాలు పెట్టి రుణాలు పొందిన 32మంది రైతుల ఖాతాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సత్తుపల్లిలో నకిలీ పాస్‌పుస్తకాలతో కోట్లాది రూపాయాలు రుణాలు పొందిన విషయం విదితమే. అందులో భాగంగా మండలంలో కూడ అన్ని బ్యాంకులలో రైతులకు సంబంధించిన రుణాల ఖాతాలను పరిశీలించనున్నట్టు తెలిపారు. మండలంలో ఎవ్వరైన నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలతో రుణాలు పొందిన అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో స్థానిక ఎస్సై పి.సురేష్,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చే రువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

మధిర	9985411342
మధిర టౌన్	9491890567
మధిర రూరల్	9963852263
బోనకల్	9701255161
ఎర్రుపాలెం	9492104750
వైరా	9866316711
చింతకాని	9492104828
ముదిగొండ	9866492332

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

మధిర: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని డివిజన్‌వ్యాప్తంగా అన్ని మండలాల్లో వరలక్ష్మీ వ్రతాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మధిరలోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే టుటౌన్ బంజారాకాలనీలోని శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక వ్రతాలు నిర్వహించారు. అలాగే వన్‌టౌన్‌లోని వర్తకసంఘం కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి వ్రతపూజలు నిర్వహించారు.

జమలాపురంలో: మండలంలోని శ్రీ రాజరాజేశ్వరీదేవి ఆలయం, జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంతోపాటుగా బుచిరెడ్డిపాలెంలో సామూహిక కుంకుమార్చనలను శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని అర్చకులు ఘనంగా కుంకుమార్చనలు నిర్వహించారు.

చింతకానిలో: మండలపరిధిలోని పాతర్లపాడు గ్రామంలో అతి పూరతన రామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అలయ అర్చకుడు హిరి సీతారామశాస్త్రి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

బోనకల్‌లో: మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకోని గార్లపాడు, లక్ష్మీపురం, ముష్టికుంట్ల గ్రామాలలో దేవాలయాలలో కుంకుమ పూజలు చేశారు.



మధిరలో అమ్మవార్లకు పూజలు, చింతకానిలో కుంకుమ పూజలు



ఎర్రుపాలెం, మధిరలో కుంకుమపూజలు

సినిమాలు

మధిర

● శాంతి	ఫిదా
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	గౌతమ్‌నంద
● వాసవి	నక్షత్రం

నాణ్యమైన భోజనం అందించాలి: టీడీపీ

ఏన్కూరు: విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. శుక్రవారం పాఠశాలను సందర్శించి వంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటని విద్యార్థినులకు నాణ్యమైన బియ్యం ఇవ్వకపోవడం వల్ల అనారోగ్యంపాలవుతున్నారని ఆయన వెంట జడ్పీటీసీ సభ్యురాలు కోపేల శ్యామల, తాళ్లూరి అప్పారావుతోపాటు సీపీఎం మండల కార్యదర్శి బాణోతు బాలాజీ, బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పూరి నాగేశ్వరరావు ఉన్నారు.

సినిమాలు

వైరా- వాసవీ
నక్షత్రం
ఏన్కూరు- లక్ష్మీనరసింహా
గౌతమ్‌నందా

బకాయి వేతనాల కోసం
కార్మికుల ఆందోళన

వైరా: సోమవరం(వైరా) గ్రామపంచాయతీలోని పారిశుధ్య కార్మికులు పెండింగ్ వేతనాల కోసం శుక్రవారం పనులు బంద్ చేసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వేతనాలు చెల్లించకపోవడంతో ఆందోళనకు దిగామని పంచాయతీ కార్మికులు తెలిపారు. వీధిలైట్లు వేసే నండ్రు వెంకటేశ్వర్‌రావుకు గత ఏడాదికాలంగా వేతనం ఇవ్వలేదని, గుండెపోటుతో ఆసుపత్రిపాలయ్యాడని, వైద్యఖర్చులకు కూడా డబ్బులు ఇవ్వనందుకు నిరసనగా ఆయనకు సంబంధించిన వారు ఒక దశలో పంచాయతీ కార్యాలయానికి తాళం వేశారు. కొందరు వారించటంతో వేసిన తాళాన్ని తొలగించారు. ఆతర్వాత పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

- ఎమ్మెల్యే మదన్‌లాల్
- తనికెళ్లలో గొర్రెల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే


బహూకరించిన గొర్రెపిల్లతో ఎమ్మెల్యే మదన్‌లాల్

కొణిజర్ల: గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ కోరారు. మండల పరిధిలోని తనికెళ్ల ఎస్సీ, బీసీకాలనీలోని ప్రాథమిక పాఠశాలలో తేజస్వీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు, యువకులు నైపుణ్యాన్ని పెంచుకునేందుకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్రనాయకులు టీవీ చౌదరి, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, సర్పంచ్ వనిత, తహసీల్దార్ సాంబశివరావు, పాపిట్ల ఏసు, అన్నారపు వెంకటేశ్వర్లు, బండారుపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా నిలదొక్కుకునేందుకే గొర్రెల పంపిణీ: ఎమ్మెల్యే

యాదవులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకే గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే మదన్‌లాల్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని తనికెళ్లలో గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పశువైద్యశాలలో మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులవృత్తులవారిని బలోపేతం చేసేందుకు కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. గొర్రెల పెంపకందారులసంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లిబాబుయాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం యాదవసోదరులకు చేస్తున్న కృషి మరువలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేజావతు వనిత, ఎంపీటీసీ గాజుల కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ చల్లా నరసింహారావు, ఎంపీపీ వడ్డమూడి ఉమారాణి, తహసీల్దార్ సాంబశివరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, పశుసంవర్ధకశాఖ ఏడీఈ శ్రీనివాస్, పశువైద్యాధికారులు కిషోర్, శ్రీమణి, వైరా మార్కెట్ కమిటి చైర్మన్ బానోతు నరసింహారావు, ఆత్మచైర్మన్ బోడపోతుల బాబు, గొర్రెలమేకలసంఘం జిల్లా కార్యదర్శి గూడె భద్రయ్య, తుప్పతి బీరయ్య, పంచాయతీరాజ్ ఏఈ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటి డైరక్టర్ చల్లా మోహన్‌రావు, ఎస్‌ఐ కృష్ణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఎమ్మెల్యే పరామర్శ

వైరా: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పదోతరగతి విద్యార్థిని తాతా భానును ఎమ్మెల్యే మదన్‌లాల్ శుక్రవారం పరామర్శించారు. వైరా సొసైటీ అధ్యక్షుడు తాతా రంగారావు మనుమరాలైన భాను సోమవరం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడింది.

బ్యాంకులో పాస్‌పుస్తకాలను
పరిశీలించిన తహసీల్దార్


రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

కారేపల్లి: కారేపల్లి ఎస్‌బీఐలో శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాసరావు, డీటీ రామకృష్ణ రైతులకు సంబంధించిన పాస్‌పుస్తకాలను పరిశీలించారు.ఈసందర్భంగా తహసీల్దార్ మట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతుల పాసుపుస్తకాలు పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలం పరిధిలోని అన్ని బ్యాంకుల్లో తనిఖీలు చేస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అటవీ అధికారులు

ఏన్కూరు: మండల పరిధిలోని కేసుపల్లి అటవీ ప్రాంతంలో శుక్రవారం జిల్లా అటవీ అధికారులు మొక్కలు నాటారు. అటవీశాఖ పరిధిలో ఇక్కడ సుమారు 30వేల మొక్కలు నాటాల్సి ఉంది. ఇప్పటికే చాలావరకు మొక్కలు నాటడం పూర్తయిందని అటవీ అధికారులు తెలిపారు. వర్షాలు రావడంతోనే పూర్తిస్థాయిలో మొక్కలు నాటుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ కన్జర్వేటర్ డాక్టర్ జి.నర్సయ్య, జిల్లా అటవీ అధికారి సునీల్‌ఎస్‌హిరామత్, రేంజ్ ఆఫీసర్ హరిప్రసాద్, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ డి.వెంకట్రావ్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ విజయ పాల్గొన్నారు.

ఇమాంనగర్‌లో పశువైద్యశిబిరం

ఏన్కూరు: మండల పరిధిలోని ఇమాంనగర్‌లో శుక్రవారం ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని చైర్మన్ భూక్యా నక్రునాయక్ ప్రారంభించారు. ఆవులు, గేదెలకు సాధారణ చికిత్సలు చేశారు. కృత్రిమ గర్భకోశ వ్యాధుల చికిత్సలు నిర్వహించారు.

రహదారిపై నీళ్లు రాకుండా చూసుకోవాలి

తహసీల్దార్ శ్రీనివాసరావు

కారేపల్లి: కారేపల్లి బస్టాండ్ సెంటరు నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో ఓఇంటిలో నుంచి రహదారిపై వస్తున్న మురుగునీటితో ఆప్రాంతవాసులు పడుతున్న ఇబ్బందిని తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు తహసీల్దార్ శ్రీనివాస్‌రావు మురుగు నీటిని పరిశీలించారు. అనంతరం బంగారుషాపు నిర్వహకుడి ఇంటి నుంచి వస్తున్న మురుగునీటిపై పరిశీలించి ఇంట్లోంచి మురుగునీళ్ల రోడ్డుమీదకు రాకుండా చూసుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. నీళ్ల బయటకు రాకుండ ఇంటి ఆవరణంలో ఇంకుడు గుంత తీసుకోవాలన్నారు. ఆయన వెంట డీటీ రామకృష్ణ, సర్పంచ్ మండెపుడిరాణి, గ్రామస్థులు మండెపుడి శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.


యజమానితో మాట్లాడుతున్న తహసీల్దార్

బీఎన్‌తండాలో ఘనంగా తీజ్ పండుగ

ఏన్కూరు: మండల పరిధిలోని భగవాన్‌నాయక్ తండాలో గురువారం రాత్రి గిరిజనులు ఘనంగా తీజ్ పండుగను నిర్వహించారు. బతుకమ్మపండుగ తరహాలో చేసుకొనే తీజ్ పండుగ శ్రావణమాసంలో గిరిజన తండాల్లో ఘనంగా నిర్వహిస్తుంటారు. గోధుమనారుతో కూడిన మొలకలబుట్టలను ఎత్తుకొని గిరిజన యువతులు ఊరేగింపు నిర్వహించారు. ఏన్కూరు చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో తండావాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ఊరేగింపుగా వస్తున్న గిరిజన యువతులు

సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వామపక్షాల ఆందోళన

వైరా: వామపక్షాలపై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాపక్షాల ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దహనంచేశారు. కేసీఆర్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని వామపక్షాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, యామాల గోపాలరావు, విప్పలమడక సర్పంచ్ పారపల్లి కృష్ణారావు, తాటిపూడి ఎంపీటీసీ సభ్యుడు మంచల జయరావు, నాయకులు బోడేపూడి వీరభద్రం, సుంకర ఉదయబాస్కర్, గుత్తా కోటయ్య, బండారుపల్లి ముత్తయ్య, నల్లమోతు వెంకటనారాయణ, షైడిపల్లి సాంబశివరావు, మేరుగు కృష్ణ పాల్గొన్నారు.


వైరాలో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

కొణిజర్ల: కమ్యూనిస్టులను సీఎం స్థాయిలో ఉండి కేసీఆర్ మాట్లాడటం దారుణంగా ఉందని నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం కొణిజర్ల సీపీఐ కార్యాలయం వద్ద సీఎం దిష్టిబొమ్మను వామపక్షాలు దహనం చేశాయి. సీఎం క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు దొండపాటి రమేష్, మండల కార్యదర్శి పీవీరావు, ఎంపీపీ వడ్లమూడి ఉమారాణి, సీపీఎం జిల్లా నాయకులు భక్య వీరభద్రం, మండల కార్యదర్శి తాళ్ళపల్లి కృష్ణ, ఎన్డీ మండల కార్యదర్శి లాల్‌మియా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

వైరా: శ్రావణమాసం రెండో శుక్రవారం ఆలయాలన్నీ భక్తుల పూజలతో కిటకిటలాడాయి. ఆలయాల్లో వరలక్ష్మీ వ్రత పూజలు చేశారు. వైరాలోని హనుమాన్‌బజారులో ఉన్న శ్రీమహాలక్ష్మమ్మ అ మ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతపూజలు చేశారు. శ్రీకోదండ రామాలయం, సాయిబాబా మందిరాలు, అయ్యప్ప ఆలయంతోపాటు మండలంలోని అన్ని ఆలయాలు, తమ ఇళ్లలో మహిళలు వరలక్ష్మీ వ్రతపూజలు చేశారు.

ఏన్కూరు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. గార్లొడ్డు, నాచారం, ఏన్కూరు, టీఎల్‌పేట తదితర గ్రామాల్లోని దేవాలయాలతోపాటు ప్రతి ఇంటిలోనూ మహిళలు వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు.

కారేపల్లి: మండలంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మీ పూజలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో సామూహిక కుంకుమపూజ చేశారు ఈకార్యక్రమంలో సర్పంచ్ మండెపుడిరాణి పాల్గొని మహిళలకు పూజసామాగ్రిని అందచేశారు.




వైరా, ఏన్కూరులో వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు


11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు
19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు
21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?




ఎ) 8 బి) 9 సి) 10 డి) 11
23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH


26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి
37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ	19) ఎ	27) సి	35) బి
2) సి	8) సి	14) బి	20) సి	28) ఎ	36) సి
3) బి	9) ఎ	15) సి	21) బి	29) సి	37) బి
4) సి	10) బి	16) బి	22) బి	30) ఎ	38) డి
5) ఎ	11) ఎ	17) ఎ	23) డి	31) బి	39) సి
6) సి	12) బి	18) సి	24) సి	32) బి	40) ఎ
			25) బి	33) సి	41) బి
			26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్ల మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్ల మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా

7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం




8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) అబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు

26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా

35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి	
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి	
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి	
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ	
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి	
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి	
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి	
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ	
		25) సి	35) ఎ	45) ఎ	55) సి	
		26) ఎ	36) సి	46) సి		

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్‌ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవా రు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

రామయ్యకు అష్టోత్తర

శత కలశాభిషేకం

భక్తి ప్రపత్తులతో పవిత్రారోపణం


పవిత్రాలను స్వామివారికి అలంకరిస్తున్న దృశ్యం

భద్రాచలం: భద్రాచలంలోని సీతా రామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం భద్రాద్రి రామయ్యకు అష్టోత్తర శత కలశాభిషేకాన్ని నిర్వహించారు. ముందుగా స్వామివారికి వేద విన్నపాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు అష్టోత్తర శతకలశాభిషేకాన్ని అర్చకస్వాములు నిర్వహించారు. హవనం అనంతరం పవిత్రాలను ప్రధాన ఆలయంనుంచి తీసుకొచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించి ముందుగా మూల వరులకు ధరింపజేసి ఆలయ ప్రాంగణంలో ఉన్న లక్ష్మీతాయారు అమ్మవారు, ఆంజనేయ స్వామి, భక్తరామదాసు, గోదాదేవి ఆలయాలకు, ఉత్సవమూర్తులకు వేసిన తరువాత చివరగా ఆలయానికి, ధ్వజస్తంభానికి, బలిపీఠానికి పవిత్రాలను ధరింపజేశారు. అలాగే అర్చకులు సైతం పవిత్రాలను ధరించారు. ప్రతి ఏటా ఆలయంలో సకల దోష నివారణార్థం పవిత్రోత్సవాలను నిర్వహించడం సంప్రదాయం. అందులో భాగంగా బుధవారం పవిత్రోత్సవాలకు అంకురారోపణం గావించారు. శని, ఆదివారాల్లో నిత్యహోమాలు నిర్వహించి వేదపారాయణం చేయనుండగా 7న చంద్రగ్రహణం అవడంతో ఉదయమే పూర్ణాహుతి, పవిత్రాల ఉద్వాసన, మహాకుంభ ప్రోక్షణ గావించనున్నారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఈవో కె.ప్రభాకర శ్రీనివాస్, ప్రధాన అర్చకుడు పొడిచేటి సీతారామానుజాచార్యులు, ఉప ప్రధాన అర్చకుడు అమరవాది విజయగోపాలకృష్ణమాచార్యులు, ముఖ్య అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, అమరవాది శ్రీనివాస రామానుజం, అమరవాది మధుసూదనా చార్యులు, అర్చకులు కందాళ్ల శ్రవణకుమారాచార్యులు, కిరణ్‌కుమారాచార్యులు పాల్గొన్నారు.


ఆలయ శిఖరానికి పవిత్రాలు అలంకరిస్తున్న దృశ్యం

జమలాపురం వెంకన్నకు ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా మూడోరోజు స్వామివారికి ప్రత్యేక అర్చనలను జరిపి పవిత్రాలకు పూజలు నిర్వహించారు. అనంతరం పవిత్రాలను భక్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాసశర్మ మాట్లాడుతూ ఈ పవిత్రాలను మెడలో గాని, గృహంలోని పూజగదిలోగాని ఉంచడం వల్ల ఆయూరారోగ్యాలతో ఉంటారని, ఎటువంటి దుష్టశక్తులు దరిచేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమణముర్తి దంపతులు చైర్మన్ ఉప్పల శివరాంప్రసాద్ పాలకవర్గ సభ్యుడు నాగిరెడ్డి వెంకయ్య దంపతులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.


పవిత్రాలను తీసుకొస్తున్న ఆలయ ఈవో, అర్చకులు



మురిపించి ఊసూరుమన్పించిన వర్షం..

పక్షంరోజులుగా చినుకు లేకుండా తీవ్రమైన ఎండలతో అల్లాడిపోతున్న వైరా ప్రాంత ప్రజలకు... శుక్రవారం మధ్యాహ్నం వాతావరణం చల్లబడి నల్లని మేఘాలు కమ్ముకోవడంతో... వర్షం కురుస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూశారు. కానీ సన్నని చినుకులు పడి, కొన్ని నిమిషాల వ్యవధిలోనే ఆ కారుమబ్బులు వీగిపోయి యథావిధిగా ఎండ రావడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు.

-వైరా


సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు


కుంకుమార్చన చేస్తున్న మహిళ

లక్ష్మీతాయారు అమ్మవారికి విశేష స్నపనం

- రామాలయంలో సామూహిక కుంకుమార్చన
- గతేడాది కంటే పెరిగిన భక్తులు
- కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం
- జిల్లాలోనూ ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా లక్ష్మీతాయారు అమ్మవారికి అర్చకులు విశేష స్నపనాన్ని నిర్వహించారు. సాయంత్రం సీతారామచంద్రస్వామి కల్యాణమూర్తులను, మేళతాళాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య నిత్యకల్యాణ మండప వేదిక వద్దకు తీసుకొచ్చారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం గావించి రామఅష్టోత్తరం, లక్ష్మీ సహస్రనామార్చనలతో పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజ, దూపదీప నైవేద్యాలు, ప్రత్యేక నివేదనలు మంగళహారతి గావించారు. చివరగా వేద ఆశీర్వచనం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భక్తులకు ఉచితంగా పూజా సామగ్రిని దేవస్థానం అధికారులు అందజేశారు. అలాగే స్వామివారి ప్రసాదం, అమ్మవారి రూపు, ఇతరత్రా పూజా సామగ్రి అందజే శారు. ఈ సందర్భంగా భక్తు లకు ప్రసాద వినియోగం గావించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.ప్రభాకర శ్రీనివాస్, ఏఈవో శ్రావణ్ కుమార్, ప్రధాన అర్చకుడు పొడిచేటి జగన్నాధాచార్యులు, ముఖ్య అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, అమరవాది శ్రీనివాస రామానుజం పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

ఖమ్మం సాంస్కృతికం: శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం జిల్లాలో వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఖమ్మం నగరంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు, వ్రతాలు జరిపారు. ఆలయాలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ , కృష్ణ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ స్తంభాద్రి లక్ష్మీ నర్సింహస్వామిగుట్ట ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. సామూహికు కుంకుమ పూజల్ని మహిళలచే జరిపారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. చెర్వుబజార్‌లోని శ్రీ దాసాంజనేయస్వామి ఆలయం, వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం, ఎన్నెస్టీ రోడ్డులోని శ్రీ మాతా కనకదుర్గ నాగలింగేశ్వరాలయం, ప్రభాత్ టాకీస్‌రోడ్డు రామాలయం, ఖానాపురం, రామాలయం, రోటరీనగర్ రాజరాజేశ్వరీ దేవీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమ పూజలు జరిపారు. ఆలయాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి.


వరలక్ష్మీ వ్రత పూజ చేస్తున్న అర్చకులు


ఖమ్మం ఎస్బీఆఫీస్ రోడ్ శివాలయం, దుర్గ ఆలయం, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో ప్రత్యేకాలంకరణలో అమ్మవార్లు


ఖమ్మం గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో...


ఖమ్మంలో..


ఖమ్మం గుట్ట ఆలయంలో...

సాగేనా..? ఎండేనా..?!



వెల వెలబోతున్న సాగర్ డ్యాం

● జాడలేని కృష్ణమ్మ పరవళ్లు..
● ఆందోళనలో 2.5 లక్షల ఎకరాల ఆయకట్టు రైతులు

ముందుగానే కురిసిన మూణ్నాలుగు చినుకులను చూసి అన్నదాతలు ఎంతగానో సంబరపడ్డారు. ఈ ఏడాది ఖరీఫ్ కరువు తీరినట్టేనని ఆనందపడ్డారు. కానీ.. ఆ సంతోషం ఎన్నో రోజులు నిలవలేదు. ఊరించిన వర్షాలు.. ఉసూరుమనిపించడంతో జలాశయాలు పూర్తిస్థాయిలో నిండలేదు. ఇక నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ప్రాజెక్టు పరిధిలో వరుసగా మూడోసంవత్సరం కూడా కరువుబారిన పడుతుందా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కూసుమంచి/ వైరా



సాగర్ ఆయకట్టులో పెరుగుతున్న నారుమడులు

2.5 లక్షల ఎకరాలు..

జిల్లాలో సాగర్ ఎడమకాల్వ పరిధిలో స్థిరీకరించిన ఆయకట్టు 2.5 లక్షల ఎకరాలు ఉంది. 16 మండలాల్లో పంటలు సాగవుతున్నాయి. వ ర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్లుగా సాగర్ నుండి నీరు విడుదల కాలేదు. ఈసారైనా వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆశించిన అన్నదాతలకు నిరాశే మిగులుతుందా..? అనే అనుమానాలు కలుగుతున్నాయి.




వైరా రిజర్వాయర్‌లో 13 అడుగులు..

వైరా రిజర్వాయర్‌లో ప్రస్తుతం 13 అడుగుల నీటిమట్టం ఉంది. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 18.6అడుగులు. ఈ రిజర్వాయర్ కుడి, ఎడమకాల్వల కింద దాదాపు 25వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ పొలాల్లో పంటలు చేతికి రావాలంటే రిజర్వాయర్ ఒకసారి పూర్తిగా నిండి, వాటిని రైతులు వినియోగించుకున్న తర్వాత.. మరోసారి కూడా రిజర్వాయర్ నిండాల్సిన అవసరముంది. కానీ.. ఆ పరిస్థితి కనుచూపుమేరలో కన్పించటం లేదు. ప్రస్తుతం ఉన్న 13 అడుగుల నీటితో పంటల సాగు ఎలా పూర్తవుతుందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది.

కర్ణాటక ప్రాజెక్టులు వదిలితేనే..

కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులపైనే మన ప్రాజెక్టుల భవితవ్యం ఆధారపడి ఉంది. ఈ ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేస్తేనే.. సాగర్‌కు నీరొస్తుంది. ప్రస్తుతం ఆ ప్రాజెక్టులు నిండినప్పటికీ.. ఇన్‌ఫ్లో పెద్దగా లేకపోవడంతో ఆ రాష్ట్రం దిగువకు నీటిని వదలడం లేదు. ఆల్మట్టి సామర్థ్యం 1,705 అడుగులకు గానూ 1,704.72 అడుగుల నీరు నిల్వఉంది. నారాయణపూర్ సామర్థ్యం 1,615 అడుగులకు గానూ 1,614.17 అడుగుల మేర నీరు ఉంది. జూరాల ప్రాజెక్టులో 1,045 అడుగులకు గానూ 1037 అడుగులు, శ్రీశైలంలో 885 అడుగులకు గానూ 777.9 అడుగులు, నాగార్జున సాగర్‌లో 590 అడుగులకు గానూ.. 500.7 అడుగుల నీరు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో.. ప్రాజెక్టులు ఎప్పుడు నిండుతాయో..? నీరు ఎప్పుడు విడుదలవుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.



వైరా రిజర్వాయర్

గతంలో సాగర్‌నీరు విడుదల చేశారిలా...

సంవత్సరం	సాగర్‌నీరు విడుదల చేసిన తేదీ
2005	ఆగస్టు 11
2006	ఆగస్టు 2
2007	ఆగస్టు 8
2008	ఆగస్టు 26
2009	సెప్టెంబరు 6
2010	సెప్టెంబరు 2
2011	ఆగస్టు 5
2012	అక్టోబరు 20
2013	ఆగస్టు 9
2014	ఆగస్టు 30
2015	విడుదల చేయలేదు
2016	విడుదల చేయలేదు

● చింతకాని మండలంలో ఎండిపోతున్న మొక్కజొన్న





వర్షాభావ పరిస్థితులతో చింతకాని మండలంలో వడబడిన పత్తి ●

గడ్డుకాలం!

● ముఖం చాటేసిన వరుణుడు
● అడపాదడపా చినుకులే.. జాడలేని భారీ వర్షాలు
● ఎండుతున్న పెసర, మొక్కజొన్న

● మున్ముందు పత్తికి పొంచి ఉన్న ముప్పు
● పలుచోట్ల బీళ్లుగానే పొలాలు
● ఇరుజిల్లాల్లో ఇదే దుస్థితి..



పెనుబల్లి రామచందర్‌రావు బంజరలో ఇలా..



కొణిజర్ల మండలం తణికెళ్లలోఎండిపోతున్న పెసర



వర్షాభావ పరిస్థితులతో చంద్రుగొండలో ఇలా..

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి- ఖమ్మం/కొత్తగూడెం)

వరుణుడు ముఖం చాటేశాడు. పదిహేనురోజులుగా వాన జాడ కానరాలేదు. ఫలితంగా ఇరుజిల్లాల్లోని పంటలు ఎండుముఖం పడుతున్నాయి. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో కొన్ని పంటలు ఎండి పోయాయి. ఓ వైపు వర్షాలు పడకపోవడం, మరో వైపు సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీరు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. జూన్, జూలై నెలలో వర్షాలు సమృద్ధిగా కురిసినా... పక్షం రోజులుగా ఆశించిన వాన ల్లేకపోవడంతో పెసర, మొక్కజొన్న లాంటి పంటలు ఎండిపోతుండగా, మరో వారం రోజుల పాటు వర్షాలు పడకుంటే పత్తి పంట ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే నాగార్జునసాగర్ నుంచి సాగునీరు వస్తుందో రాదో తెలియక సతమవుతున్న రైతు వరుణదేవుడు కరుణ కోసం ఎదురు చూస్తున్నాడు. ఎన్నెస్పీ కింద ఆయకట్టు రైతులు పచ్చిరొట్టగా పెసర లాంటి పంటలను వేసుకు న్నారు. ఖమ్మం జిల్లాలో సాధారణ పంటల విస్తీర్ణం 2లక్షల35వేల 327హెక్టార్లు కాగా ఇప్పటి వరకు లక్షా 43వేల633హెక్టార్లలో సాగు చేశారు. ఇందులో పత్తిపంట లక్షా4వేల532హెక్టార్ల లో వేయగా, 8,912 హెక్టార్లలో పెసర పంటను, 2,930 హెక్టార్లలో మొక్కజొన్న, బావులు, బోర్ల కింద 14,018 హెక్టార్లలో వరి పంటలను వేశారు. వర్షాలు పడకపోవడంతో వేలాది హెక్టార్లలోని పంటలు ఎండిపోతున్నాయి. జూలైలో సాధారణ వర్షపాతం 272 మిల్లీమీటర్లు కాగా 203మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ నెలలో 24.5 మిల్లీమీటర్ల వర్షపాతం పడాల్సి ఉండగా ఇప్పటి వరకు 11.8 మిల్లీ మీటర్లు మాత్రమే పడింది. ఖమ్మం జిల్లాలో ఇప్పటికే సుమారు 4వేల హెక్టార్లలో పెసర పంట ఎండిపోగా, 400 హెక్టార్లలో మొక్కజొన్న ఎండిపోయింది.

ఇదీ పరిస్థితి..

గతేడాది మిర్చి మిగిల్చిన నష్టాలతో రైతులు పత్తి పంటపై మొగ్గు చూపారు. జూన్, జూలై నెలల ప్రథమార్థంలో ఖమ్మం జిల్లాతో పోలిస్తే భద్రాద్రి జిల్లాలో వర్షపాతం అధికంగానే నమోదైంది. ఆ తర్వాత వర్షాభావ పరిస్థితులు ఏర్పడటంతో పంటల సాగుపై ప్రభావం చూపింది. జూలై ద్వితీయార్థంలో వర్షాభావ పరిస్థితుల వల్ల కిన్నెరసాని, మూకమామిడి, గోదావరి పరివాహకం, తాలిపేరు, పెదవాగు ప్రాజెక్టుల పరిధిలో తప్ప ఎక్కడా ఆశించిన స్థాయిలో వరి సాగవ్వలేదు. గతేడాది ఇదే సమయానికి అరవై వేలఎకరాల్లో వరి సాగవ్వగా.. ఈ ఏడాది 40వేల ఎకరాలకే పరిమితమైందని అధికారులు చెబుతున్నారు.

అశ్వాపురంలో దారుణ పరిస్థితులు

జిల్లాలో వరి ఎక్కువగా సాగయ్యే మండలాల్లో అశ్వాపురం ఒకటి. ఇక్కడ సుప్రసిద్ధ తుమ్మల చెరువు కింద వేలాది ఎకరాల్లో వరి సాగవుతుంది. ఈ ఏడాది ఆశించనమేర వర్షాలు కురవకపోవడంతో వరి సాగు సగానికి సగం తగ్గింది. పొలాలు బీళ్లుగా దర్శనమిస్తున్నాయి. గత పదేళ్లల్లో ఎన్నడూ ఇలాంటి పరిస్థితులను చూడలేదని రైతులు చెబుతుండటం అక్కడి దుర్భర స్థితిని కళ్లకు గడుతోంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో...

ఉదయం పొడి వాతావరణం.. మధ్యాహ్నం ఎండ.. సాయంత్రం మబ్బులు.. అడపాదడపా చినుకులు.. ఇదీ గత పదిరోజులుగా జిల్లాలో నమోదవుతున్న వాతావరణం. చిరుజల్లులు పత్తి, ఆరుతడి పంటలకే మేలు చేకూర్చుతున్నాయని రైతులు వాపోతున్నారు. అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉత్సాహంతో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. మిగతా ప్రాంతాల్లో ఈ పరిస్థితి లేదు. మూకమామిడి, గోదావరి పరివాహకం, కిన్నెరసాని, పెదవాగు పరిధిలో ఆయకట్టు సాగవుతోంది. జూన్, జూలైల్లో వర్షాలు కురిసినా అవి.. పత్తి, పెసర, మినుము లాంటి ఆరుతడి పంటలకే ఉపయోగ పడ్డాయి. ఈ ఏడాది జిల్లాలో 59 సెం.మీ వర్షపాతం నమోదైంది. గతేడాది కంటే 90మి.మీటర్లు ఎక్కువ. దమ్మపేట మండలంలోనే పూర్తిస్థాయిలో నాట్లు పడ్డాయని అధికారులు చెబుతున్నారు.

వర్షాభావ పరిస్థితులు ఎక్కువగా ఉన్న మండలాలు..

- చింతకాని మండలంలో వేసిన 1100 ఎకరాల్లోని పెసర ఎండిపోతుండగా 1600 ఎకరాల్లో మొక్కజొన్న ఎండిపోయే పరిస్థితిలో ఉంది.
- కొణిజర్ల మండలంలో 2వేల ఎకరాల్లో పెసర ఎండుముఖం పట్టగా, వారం రోజుల్లో వర్షాలు పడకుంటే 20వేల ఎకరాల్లో పత్తి ఎండిపోయే ప్రమాదం ఉంది.
- కూసుమంచి మండలంలో 4వేల ఎకరాల్లో పెసర ఎండిపోతుండగా, 17 వేల ఎకరాల్లో పత్తి పంటకు ప్రమాదం పొంచి ఉంది.
- ఖమ్మం రూరల్ మండలంలో 800 ఎకరాల్లో పెసర ఎండిపోతుండగా, 325 ఎకరాల్లో మొక్కజొన్న వడబడుతోంది. 14,653 ఎకరాల్లో పత్తి ఎంపిపోయే అవకాశం ఉంది.
- తిరుమలాయపాలెం మండలంలో 3,750 ఎకరాల్లో పెసర వేయగా 2 వేల ఎకరాల్లో ఎండిపోయింది. 18వేల ఎకరాల్లో వేసిన పత్తికి ప్రమాదం వాటిల్లనుంది.
- నేలకొండపలి మండలంలో 2,100 ఎకరాల్లో పెసర వేయగా వెయ్యి ఎకరాల్లో ఎండిపోగా, మొక్క జొన్న 200 ఎకరాల్లో వేయగా ఆ పంట కూడా ఎండిపోతోంది. 4,900ఎకరాల్లోని పత్తి వర్షంపడకుంటే ఎండిపోనుంది.
- రఘునాథపాలెం మండలంలో వెయ్యి ఎకరాల్లో వేసిన పెసర ఎండిపోయే ప్రమాదం ఉండగా వర్షాలు పడకుంటే వేసిన 18,700 పత్తికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.



కరకగూడెంలో బీళ్లుగా పొలాలు



నేలకొండపల్లి మండలంలో వడబడిన పెసరచేను



సత్తుపల్లి మండలంలో వడబడుతున్న పత్తిచేను



మధిరలో వడబడుతున్న మొక్కజొన్న



కూసుమంచిలో వడబడిపోతున్న పత్తిపంట

నేడు జాగ్రుతి కవితాంజలి

సాంస్కృతికం: కాళోజీ, జయశంకర్ జయంతి సందర్భంగా శనివారం జాగృతి కవితాంజలి నిర్వహిస్తున్నట్టు తెలంగాణ జాగృతి జిల్లా యూత్ వింగ్ అధ్యక్షుడు వనం నాగేంద్ర తెలిపారు. నగరంలోని కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలలో సాయంత్రం 4.30 గంటలకు జరిగే కార్యక్రమంలో అందరూ పాల్గొనవచ్చన్నారు. ఊరు, బాల్యం, జీవన విధానం, వృత్తులు, భాష, సంస్కృతి, కళలు, ప్రకృతి అంశాలపై కవితాంజలి ఉంటుందన్నారు.

సినిమాలు

● ఆదిత్య	జబ్ హ్యారీమెట్ సేజల్
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	నక్షత్రం
● నర్తకి	దర్శకుడు
● తిరుమల	గౌతమ్‌నందా
● కిన్నెరసాని	బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్
● శ్రీనివాస	నిన్నుకోరి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● **ఇంద్ర**

- ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్ఈఎల్)
- మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- సాయంత్రం : 4.30, 6.00
- రాత్రి : 11.30, 12.30

● **సూపర్ లగ్జరీ**

- ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

దళారుల బజార్



భక్తరామదాసు కళాక్షేత్రం సమీపంలోని రైతుబజార్

- రైతుబజార్‌లో దళారులదందా
- రాజకీయ నాయకుల అండతో రైతులపై పెత్తనం

స్పోర్ట్స్: నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రం వద్ద ఉన్న రైతుబజార్‌లో దళారుల దందా ఎక్కువైంది. రైతుల కన్నా దళారులే ఎక్కువగా ఉండడంతో రైతులు విస్తుపోతున్నారు. ఏ భూములు లేకపోయినా కొంత మంది దళారులు రైతుల అవతారం ఎత్తి బయటి మార్కెట్ల నుంచి ఆకుకూరలు పెద్ద ఎత్తున కొనుగోలుచేసి రైతుబజార్‌లో విక్రయిస్తూ తమ దందా కొనసాగిస్తున్నారు. అదేవిధంగా బయటి వ్యక్తులతో పాటు, అక్కడ కాస్తో కూస్తో అమ్మకాలు జరుపుకుంటున్న రైతులకు సైతం ఆకుకూరలను సరఫరా చేస్తూ పెద్ద ఎత్తున లాభాలు గడిస్తూ వారిపై పెత్తనం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం దళారులు, రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దళారులు తెచ్చిన ఆకుకూరలను మూటలు కట్టి అమ్మకాలు నిలిపివేసి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొంతమంది దళారులకు రాజకీయ నాయకులతో కాస్తో కూస్తో పలుకుబడి ఉండడం వల్ల వారి దందాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరు చేసే ఆగడాలకు అడ్డుకట్ట వేసేవారు లేరని ఆరోపణలుకూడా వినిపిస్తున్నాయి. కేవలం రైతుల కోసమే ఏర్పాటుచేసిన రైతుబజార్ దళారులబజార్‌గా పేరుగడిస్తుందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దీనిపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణలేక పోవడంతో దళారులు రెచ్చిపోతున్నారని ఏకంగా కొందరు వినియోగదారులు పేర్కొంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి దళారీ దందాకు చెక్‌పెట్టాలని వినియోగదారులు పేర్కొంటున్నారు.

నగరంలో దుబ్బాక కమిషనర్ పర్యటన





వ్యక్తిగత మరుగుదొడ్లను తనిఖీచేస్తున్న దుబ్బాక కమిషనర్ భోగేశ్వర్, సమావేశంలో మాట్లాడుతున్న భోగేశ్వర్

కార్పొరేషన్: సిద్దిపేట జిల్లా దుబ్బాక మునిసిపల్ కమిషనర్ భోగేశ్వర్ శుక్రవారం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాలనీలో స్వచ్ఛభారత్ కింద నిర్మిస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. నగరంలో మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాన్ని, ఇప్పటివరకు పూర్తైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బిల్లులు సకాలంలో వస్తున్నాయా..? లేదా..? అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్యాంమోహన్, ఆమన్ పాల్గొన్నారు

సకాలంలో లక్ష్యాన్ని పూర్తిచేయాలి

వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యాన్ని సకాలంలో పూర్తిచేయాలని దుబ్బాక కమిషనర్ భోగేశ్వర్ కోరారు. శుక్రవారం ఖమ్మంకార్పొరేషన్ కార్యాలయంలో ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, వర్క్ఇన్‌స్పెక్టర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. లక్ష్యానికి తుది గడువు సమీపిస్తున్న తరుణంలో అన్ని శాఖలసమన్వయంతో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

● విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

క్రైం: భవన స్లాబ్ తొలగిస్తుండగా డ్రిల్లింగ్ మిషన్‌కు విద్యుత్ సరఫరా జరిగి కార్మికుడు మృతి చెందాడు. శుక్రవారం నగరంలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. కృష్ణాజిల్లా నున్నకు చెందిన బండారు ప్రసాదరావు కొంతకాలంగా నగరంలో డ్రిల్లింగ్ మిషన్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. శుక్రవారం నగరంలోని మమతా ఆసుపత్రి రోడ్‌లోని భవనం స్లాబు తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదఘాతానికి షాక్‌కు గురయ్యాడు. తోటి కార్మికులు అతన్ని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య మాణిక్యం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

● అట్రాసిటీ కేసు నమోదు

క్రైం: టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరిపై శుక్రవారం అట్రాసిటీ కేసునమోదయ్యింది. స్థలం వివాదం విషయంలో బోయిన నరసింహారావు, భాగ్య దంపతులు తనను కులం పేరుతో ధూషించారని భట్టు కవిత అనే మహిళ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసునమోదు చేశారు.

ఇదరు యువకులపై షీటీం కేసులు

క్రైం: విద్యార్థినులు, యువతులను వేధిస్తున్న ఇద్దరు యువకులపై శుక్రవారం వేర్వేరుగా కేసులు నమోదయ్యాయి. నగరంలోని కాల్వొడ్డు ప్రాంతంలో ధరావత్ నరసింహ అనే యువకుడు అక్కడి బస్టాప్‌లో నిల్చుని బస్సు ఎక్కే విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. దీంతో మఫ్టీలో అక్కడ ఉన్న షీటీం బృందం గమనించి అతడిని అదుపులోకి తీసుకుని షీటీం ఇన్‌చార్జ్ సీఐ అంజలి వద్దకు తీసుకెళ్లారు. సీఐ ఆ యువకుడికి కౌన్సెలింగ్ ఇచ్చిన అనంతరం త్రీటౌన్ పోలీసులకు అప్పగించగా వారు కేసు నమోదు చేసి కోర్టుకు పంపారు. కాగా రోటరీనగర్ ప్రాంతంలో కన్నెగంటి నాగేశ్వరరావు అనే యువకుడు బస్టాప్ వద్దకు వచ్చి తనను వేధిస్తున్నాడని ఒక యువతి షీటీంకు ఫిర్యాదు చేయగా షీటీం బృందం నిఘావేసి అదుపులోకి తీసుకున్నారు. కౌన్సెలింగ్ అనంతరం అతన్ని టుటౌన్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసి కోర్టుకు పంపారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి'

బైపాస్‌రోడ్డు: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు దైదా వసంతరావు, ఎమ్మార్పీఎస్ నగర ఇన్‌చార్జ్ తూరుగంటి అంజయ్య డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ధర్నాచౌక్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం మూడోరోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలు వేసి దీక్షలు ప్రారంభించారు. తూరుగంటి అంజయ్య మాదిగ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలు 11వ తేదీతో ముగుస్తుండటంతో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సామాజిక న్యాయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఇద్దరు సీఎంలు తక్షణమే అఖిలపక్ష బృందంతో ఢిల్లీకి వెళ్లి మద్దతు తెలిపి ప్రధానితో మాట్లాడి చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



మూడో రోజు దీక్షను ప్రారంభిస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో చిర్రా వెంకన్న, శ్రీను, హరికృష్ణ, శేఖర్, సతీష్, రాములు, సాగర్, రఘు, శ్రీను పాల్గొన్నారు.

రేపు బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అర్హత పరీక్ష

చర్చికాంపౌండ్: డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ అర్హత పరీక్ష, బీఈడీ, బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్) అర్హత పరీక్షలను నగరంలోని ఎస్సార్అండ్‌బీజీఎన్నార్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఖమ్మం ఏడీ రమాదేవి శుక్రవారం తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి 12.30 గంటల వరకు డిగ్రీ, బీఈడీ పరీక్షలు, మధ్యాహ్నం బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ 2 గంటల నుంచి 4 గంటల వరకు జరుగుతాయని ఆమె పేర్కొన్నారు.

స్టాండింగ్ కమిటీ సభ్యుల

నియామకం లాంఛనమే..!

● నామినేషన్ దాఖలు చేసిన ఐదుగురు కార్పొరేటర్లు

కార్పొరేషన్: కార్పొరేషన్‌లో స్టాండింగ్ కమిటీ సభ్యుల పదవీకాలం పూర్తికావడంతో కొత్త సభ్యుల నియామకం ప్రక్రియ ప్రారంభమైంది. శుక్రవారం మధ్యాహ్నం వరకు కార్పొరేటర్ల నుంచి నామినేషన్లు స్వీకరించారు. స్టాండింగ్ కమిటీలో ఐదుగురు సభ్యులను నియమించనుండగా ఐదుగురు కార్పొరేటర్లు మాత్రమే నామినేషన్ వేయడంతో ఇక వారి నియామక ప్రక్రియ లాంఛనం కానుంది.

ఇక లాంఛనమే...

స్టాండింగ్ కమిటీలో ఐదుగురు సభ్యులను నియమించాల్సి ఉంది. కేవలం ఐదుగురు కార్పొరేటర్లు మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో వారి నియామకం లాంఛనం కానుంది. అయితే స్టాండింగ్ కమిటీ సభ్యుల నియామకాన్ని ఈ నెల 12వ తేదీన ప్రకటిస్తారు.

నియామకం షెడ్యూల్ ఇలా...

వాస్తవంగా స్టాండింగ్ కమిటీ సభ్యుల నియామకం షెడ్యూల్ ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల వరకు కార్పొరేటర్ల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. శనివారం నామినేషన్లు పరిశీలించి జాబితా ప్రదర్శిస్తారు. ఆదివారం నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. 8వ తేదీన పోటీలో ఉన్న కార్పొరేటర్ల తుది జాబితా ప్రదర్శిస్తారు. 12వ తేదీన ఎన్నికలు నిర్వహించి ఓట్ల లెక్కింపు తరువాత స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారిని ప్రకటించనున్నారు. అయితే ఆరు వరకు నామినేషన్లు వేస్తేనే ఈ ప్రక్రియ సాగుతుంది. అయితే శుక్రవారం కేవలం ఐదుగురు కార్పొరేటర్లు మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో వారినే ఎంపిక చేయనున్నారు.



నామినేషన్లు వేస్తున్న కార్పొరేటర్లు

ఆ ఐదుగురు...

మొదటి డివిజన్ కార్పొరేటర్ ధరావత్ రామ్మూర్తి, 17వ డివిజన్ కార్పొరేటర్ పునుకొల్లు నీరజ, 26వ డివిజన్ కార్పొరేటర్ పగడాల నాగరాజు, 29వ డివిజన్ కార్పొరేటర్ షౌకత్ అలీ, 46వ డివిజన్ కార్పొరేటర్ కనకం లక్ష్మి స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేశారు. వారిని 12వ తేదీన అధికారికంగా ప్రకటించనున్నారు.

ధరావత్ రామ్మూర్తిని 7వ డివిజన్ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు బలపరిచారు. పునుకొల్లు నీరజ నామినేషన్‌ను 16వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళీ, పగడాల నాగరాజు నామినేషన్‌ను 32వ డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి ఇందిర, షౌకత్ అలీ నామినేషన్‌ను 14వ డివిజన్ కార్పొరేటర్ మందడపు మనోహర్‌రావు, కనకం లక్ష్మి నామినేషన్‌ను 47వ డివిజన్ కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు బలపరిచారు. మేయర్ పాపాలాల్ ఆధ్వర్యంలో ఆయన ఛాంబర్‌లో నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంచందర్‌కు, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ రెడ్డికి అందజేశారు.



ధరావత్ రామ్మూర్తి నాయక్, కనకం లక్ష్మి, పునుకొల్లు నీరజ, పగడాల నాగరాజు, షౌకత్ అలీ

ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్

టౌన్: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక సిబ్బంది శుక్రవారం నగరంలోని ప్రభుత్వాసుపత్రిలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రమాదం జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్ద వారు ప్రదర్శించి చూపారు. అగ్నిమాపక కేంద్రం సబ్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి ఆధ్వర్యంలో సిబ్బంది ఈ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మదన్‌సింగ్, పిల్లల వైద్యులు బి. వెంకటేశ్వర్లు, జిల్లా క్వాలిటీ అస్సురెన్స్ మేనేజర్ టి. ఉపేందర్, హెడ్ నర్సులు సునీత, మేరీ, శానిటరీ సూపర్‌వైజర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ సిగ్నళ్లను మెరుగుపర్చాలి

● టెలికం జీఎంను కలిసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

మామిళ్లగూడెం: జిల్లాలో సెల్‌నెట్ వర్క్ సిగ్నళ్లను మెరుగుపరచాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కోరారు. శుక్రవారం నగరంలోని బీఎస్ఎన్ఎల్ భవనంలో జీఎం లక్ష్మణ్‌కుమార్ బాబును ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో బీఎస్ఎన్ఎల్ సెల్‌వన్ సిగ్నళ్లు సరిగా పనిచేయడంలేదని అన్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సమాచార లోపంతో కొన్ని ప్రాంతాల్లో సిగ్నళ్లు పనిచేయడంలేదని ఎమ్మెల్యేకు వివరించారు. సాధ్యమైనంత వేగంగా వ్యవస్థను మెరుగుపరుస్తామని అన్నారు. జీఎంను కలిసిన వారిలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుద్దుకూరి సుమంత్ తదితరులు ఉన్నారు.



జీఎంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

విధులు సరిగా నిర్వహించనందుకే తొలిగించాం

● మేయర్ పాపాలాల్

కార్పొరేషన్ : తన వద్ద వ్యక్తిగత సహాయకుడిగా పనిచేస్తున్న వ్యక్తి విధులు సరిగా నిర్వహించకపోవడంతో పాటు తరచూ గైర్హాజరవుతుండడంతో తొలగించామని మేయర్ డాక్టర్ జి.పాపాలాల్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఆ సహాయకుడు ఇతరులవద్ద డబ్బులు వసూలు చేయలేదని, కేవలం విధులకు తరుచూ గైర్హాజరు కావడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండడం వల్లే తొలిగించామని స్పష్టం చేశారు.

టోకెన్ సమ్మెకు కాంట్రాక్టు కార్మికుల పిలుపు

మయూరి సెంటర్: తమ వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టు కార్మికులు ఈ నెల 29, 30న రెండు రోజులపాటు టోకెన్ సమ్మెకు పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నగర కమిషనర్‌కు టోకెన్ సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వివిధ మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌లు, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న, పారిశుధ్యం, వాటర్ సప్లయ్, పార్కు స్ట్రీట్ లైటింగ్, వివిధ కేటగిరీల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లలో ఉద్యోగులుగా అనేక సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికుల వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం వస్తే కాంట్రాక్టు వ్యవస్థ రద్దవుతోందని, కాంట్రాక్టు పద్ధతుల్లో పనిచేస్తున్న మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీనిచ్చిన సీఎం నేడు ఆ హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని, హైదరాబాద్ తరహాలో అన్ని మునిసిపాలిటీల్లో కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. నోటీస్ అందజేసిన వారిలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే. నర్సింహారావు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జి. రామయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మందా వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్, విప్లవ్‌కుమార్, టి. కృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.



కమిషనర్‌కు నోటీసు అందజేస్తున్న దృశ్యం

సీపీఎస్ రద్దు చేయాలని 9న ధర్నా

ఎడ్యుకేషన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న అర్బన్, ఖమ్మంరూరల్ తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని యుటీఎఫ్ భవన్‌లో శుక్రవారం యుటీఎఫ్, టీపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు సమావేశం జరిపారు. ఈ సందర్భంగా సంఘం నేతలు బుర్రి వెంకన్న, కృష్ణారావు, శేఖర్, నర్సింహారావు మాట్లాడుతూ ఈ ధర్నాలో ఆయా మండల, నగరంలోని ఉపాధ్యాయులంతా పాల్గొనాలని పేర్కొన్నారు.

ప్రైవేటు ఐటీఐలపై చర్యలు తీసుకోవాలి

పీఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవులు, ఉపేందర్

మయూరి సెంటర్: నగరంలోని ఐటీఐల్లో జరుగుతున్న వార్షిక పరీక్షల్లో ప్రైవేట్ ఐటీఐల యజమాన్యాలు సిండికేటై ప్రతిభ కలిగిన విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని, కాపీయింగ్‌కు పాల్పడుతున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పీఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీవీ రాఘవులు, ఎం. ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో సుందరయ్య భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు జ్ఞానం అందించాల్సిన యజమానులు ఇలాంటి అక్రమాలకు పాల్పడుతుంటే చూస్తూ ఉండటం బాధాకరమన్నారు. విద్యను వ్యాపారం చేస్తున్న ఐటీఐలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఆంధ్రజ్యోతి
ఖమ్మం టౌన్
12 శనివారం 5 ఆగస్టు 2017

కామేపల్లిలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

కామేపల్లి: కమ్యూనిస్టులపై ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సీపీఎం, సీపీఐల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు దుగ్గి కృష్ణ, ఏపూరి లతాదేవి మాట్లాడారు. రాష్ట్రంలో కమ్యూనిస్టుల ఓట్లతో గెలిచిన కేసీఆర్ కృతజ్ఞతలను మరిచి అనుచిత వ్యాఖ్యలు చేయటం బాధాకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు బాదావత్ శ్రీను, హుస్సేన్, వీరన్న పాల్గొన్నారు.

కామేపల్లిలో వరలక్ష్మీ వ్రతం

కామేపల్లి: మండలంలోని గ్రామాల్లో మహిళలు శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రత్యేకంగా లక్ష్మీదేవికి పూజలు చేశారు. కుటుంబంలో అష్టైశ్వర్యాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని పూజలు చేశారు.

వివాహిత ఆత్మహత్య

క్రైం: నగరంలోని ప్రశాంతినగర్‌కు చెందిన ఓ వివాహిత శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ప్రశాంతినగర్‌కు చెందిన గుడ్లపల్లి స్వరూప(22)కు 11 నెలల పాప హర్షిణి ఉంది. శుక్రవారం ఆ పాప ఇంట్లో ఏడుస్తుండడంతో చుట్టుపక్కల వారు గమనించగా స్వరూప ఉరివేసుకుని ఉంది. కాగా.. తన అల్లుడు వేధించటం వల్లే తన కూతురు బలవన్మరణానికి పాల్పడిందని ఆమె తల్లి నారగాని సైదమ్మ అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పెళ్లి సమయంలో ఎకరం పొలం, లక్షన్నర కట్నం ఇచ్చినప్పటికీ తన అల్లుడు అదనపు కట్నం కోసం కొంత కాలంగా వేధిస్తుండటంతో తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందని పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పబ్లిక్ సెక్టార్ బ్యాంకులపై ప్రశ్నించిన ఎంపీ పొంగులేటి

టౌన్: పబ్లిక్‌సెక్టార్‌బ్యాంకులను ఏకీకృతం చేసే యోచనలో ప్రభుత్వం ఉందా? అని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పార్లమెంట్‌లో లిఖిత పూర్వకంగా ప్రశ్నించారు. దీనికి సంబంధించని వివరాలు, లక్ష్యాలను తెలపాలని కోరారు. ఈ విషయంపై సంఘం ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారా? అని ఎంపీ ప్రశ్నించారు. అందుకు సంబంధిత మంత్రి సమాధానం ఇస్తూ పబ్లిక్‌సెక్టార్ బ్యాంకులు ఏకీకరణ కోసం ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రతిపాదనలు లేవని తెలిపారు.

'సీఎం వ్యాఖ్యలు సరికావు'

మయూరి సెంటర్: ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కమ్యూనిస్టుల పట్ల ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. హోదా మరిచి మాట్లాడితే రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్తారని, తెలంగాణ ఉద్యమంలో ఇప్పుడున్న నాయకులంతా ఎక్కడున్నారో గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని రాష్ట్రసాధన కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించినా కమ్యూనిస్టుల పట్ల అనుచితంగా మాట్లాడిన సీఎం కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ముగ్గురు విద్యార్థుల ఎంపిక

చర్చికాంపౌండ్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ బెస్ట్ ట్యాక్స్ ఫైలర్స్, నగరానికి చెందిన సావరిన్ ఐటీ సొల్యూషన్స్ సంస్థలకు తమ విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారని ఎస్‌బీఐటీ సెక్రటరీ, కరస్పాండెంట్ చింతనిప్పు లాలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 19, 20 తేదీల్లో తమ కళాశాలలో జరిగిన ప్లేస్‌మెంట్స్‌లో బెస్ట్ ట్యాక్స్‌కు ఇద్దరు, సావరిన్‌కు ఒక్కరు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ట్యాక్స్ అనలిస్ట్ ఉద్యోగాలకు ఫైనల్ ఇంటర్వ్యూలను గత నెల 28, 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించి తాజాగా ఫలితాలు ప్రకటించారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు ఎం. రోహిత్, ఫణికుమార్, శ్రావణిలను కళాశాల యజమాన్యం అభినందించారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం



నగరంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు ఇళ్లలో పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ నివాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకొన్నారు. ఆలయాల్లో సామూహిక కుంకుమ పూజలు జరిపారు. మహిళలు ఈ పూజల్లో పాల్గొన్నారు.

- సాంస్కృతికం

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	46
వంకాయ	34
బెండకాయ	20
పచ్చిమిర్చి	40
కాకరకాయ	36
బీరకాయ	30
సొరకాయ	20
దొండకాయ	18
పొట్లకాయ	30
దోసకాయ	30
చిక్కుడు	54
గోరుచిక్కుడు	40
క్యాబేజీ	20
ములక్కాయ(1)	3
ఆలుగడ్డ	14
చామగడ్డ	34
క్యారెట్	60
బీట్‌రూట్	34
ముల్లంగి	40
కంద	60
బీన్స్	64
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	20

- ఖమ్మం స్పోర్ట్స్

అథ్లెటిక్స్‌లో నగర విద్యార్థుల ప్రతిభ

స్పోర్ట్స్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో ఈ నెల 2వ తేదీన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలస్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు ప్రతిభ చూపారని అథ్లెటిక్స్ కోచ్ ఎండీ. గౌస్ శుక్రూఆరం తెలిపారు. అండర్ - 10 విభాగంలో బి. వైశాలి 60 మీటర్లు, 100 మీటర్ల పరుగు పోటీల్లో స్వర్ణ పతకం, అండర్ - 12 విభాగంలో ఎస్. ప్రణీత 200 మీటర్ల పరుగు పోటీ, లాంగ్‌జంప్‌లో స్వర్ణ పతకాలు, 80 మీటర్ల పరుగు పోటీల్లో రజత పతకం సాధించారని ఆయన తెలిపారు. అండర్ - 14 విభాగంలో ఏ. మైథిలి 600 మీటర్ల పరుగు పోటీలో స్వర్ణం, లాంగ్‌జంప్‌లో రజతం, ఎస్‌కే. ఆఫ్రీన్ 600 మీటర్ల పోటీలో రజతం, ఏ. అక్షిత 100 మీటర్ల పరుగు పోటీలో స్వర్ణం, డి. శివానీ 100 మీటర్ల పరుగు పోటీలో రజతం, లాంగ్ జంప్‌లో కాంస్య పతకం సాధించారని తెలిపారు.



ప్రతిభ చూపిన విద్యార్థులు

అండర్ - 16 విభాగంలో...

పి. లిఖిత 400 మీటర్ల పరుగు పోటీలో స్వర్ణ పతకం, 100 మీటర్ల పరుగులో రజతం, ఎస్‌కే. సమీరా 2 కి.మీ పరుగు పోటీలో స్వర్ణ పతకం సాధించారని తెలిపారు.

అండర్ - 18 విభాగంలో జి. సంధ్య 800 మీటర్ల పరుగు పోటీలో స్వర్ణ పతకం, ఎల్. దీప్తి, లాంగ్‌జంప్‌లో రజతం, 100 మీటర్ల పరుగు పోటీలో రజత పతకం సాధించారని తెలిపారు.

అండర్ - 20 విభాగంలో తేజస్విని 400 మీటర్ల పరుగు పోటీలో స్వర్ణ పతకం సాధించిందని తెలిపారు.

బాలుర విభాగంలో ఏ. రోషణ్ 400 మీటర్ల పరుగు పోటీలో రజత పతకం, సీహెచ్. నవీన్ 5 కిమీ పరుగు పోటీలో రజత పతకం, పి. జయసూర్య 100 మీటర్ల పరుగు పోటీలో స్వర్ణ పతకం సాధించారని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 12, 13 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా జట్ల తరపున పాల్గొంటారని ఆయన తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను డీవైఎస్‌వో పరందామిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు షఫి, సుధాకర్, కృష్ణయ్య, శశి తదితరులు అభినందించారు.

'మండల మహాసభను జయప్రదం చేయాలి'

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెంలో ఈనెల 12న జరిగే డీవైఎఫ్‌ఐ మండల మహాసభను జయప్రదంచేయాలని సంఘం జిల్లాఅధ్యక్షుడు ఎస్‌కె బషీరుద్దీన్ కోరారు. ఈమహాసభకు మండలంలోని వివిధగ్రామాలనుంచి 150మంది హాజరుకానున్నారని, జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో మండల కార్యదర్శి రాజశేఖర్, మండలఅధ్యక్షుడు సుందరయ్య, కె.నాగేశ్వరరావు, వెంకటేష్, వీరబాబు పాల్గొన్నారు.

అసహనంతోనే సీఎం వ్యాఖ్యలు

• వామపక్షాల ఆందోళన, దిష్టిబొమ్మ దహనం

నేలకొండపల్లి: హైదరాబాద్‌లో ప్రగతిభవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వామపక్షాలపై అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని ఖండిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు అన్నారు. కేసీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం నేలకొండపల్లి పీఎస్సార్ సెంటర్లో సీపీఎం కార్యకర్తలు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను తగులబెట్టారు. కమ్యూనిస్టులను లేకుండా చేయటం ఎవరితరం కాదన్నారు. కార్యక్రమంలో రచ్చా నర్సింహారావు, టి.లింగయ్య, కొల్లి రాధాకృష్ణమూర్తి, పగిడికత్తుల నాగేశ్వరరావు, చావా లెనిన్, మందడపు మురళి, మందడపు ప్రకాశరావు, భూక్యా కృష్ణ, సామాల మల్లికార్జున్, మారుతి కొండల్ తదితరులు పాల్గొన్నారు

ఖమ్మరూరల్: సీఎం కేసీఆర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని సీపీఎం మండల కార్యదర్శి నండ్రప్రసాద్ హెచ్చరించారు. రూరల్ మండలం నాయుడుపేటలో సీపీఎం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. కమ్యూనిస్టులతో పెట్టుకున్న వారు పతనమవుతారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలకు పట్టిన గతే కేసీఆర్‌కు కూడా పడుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు బండెల వెంకయ్య, పి.సంగయ్య, మోహన్‌రావు, నాగేశ్వరరావు, వెంకన్న, నందిగామ కృష్ణ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: సీఎం కేసీఆర్ అనుచిత వాఖ్యలకు నిరసనగా శుక్రవారం తిరుమలాయపాలెంలో సీపీఎం ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆపార్టీ మండల కార్యదర్శి ఎ.నర్సయ్య మాట్లాడుతు సీఎం కేసీఆర్ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం పోరాడే సీపీఎంని విమర్శిస్తే ప్రజలే గుణపాఠం చెబుతారన్రాను. ఈకార్యక్రమంలో సీపీఎంపార్టీనాయకులు కొమ్ము, వెంకటరామిరెడ్డి, డీవైఎఫ్ఐ అధ్యక్షుడ బషీరుద్దీన్, కేవీపీఎస్ మండలఅధ్యక్షుడు రాయిండ్ల సుందరయ్య, బి.రాములు, కె.నాగేశ్వరావు, రాజశేఖర్, మంగపతి, వెంకటేష్ పాల్గొన్నారు.





నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వామపక్ష నాయకులు

కూసుమంచి సమాచారం

తహసీల్దార్	97013 46958
ఎంపీడీవో	94409 06916
సీఐ	94409 04879
ఎస్ఐ	94409 04884
ఎక్సైజ్ సీఐ	94409 02672
ఎంఈవో	94412 74719
ఏవో	88866 14227
ఏడీఈ ట్రాన్స్‌కో	94408 11530
ఏఈ ట్రాన్స్‌కో	94408 11544
ఏఈ పీఆర్	98492 54242
ఈవోపీఆర్డీ	94906 10820
డీఈ ఆర్‌డబ్ల్యూఎస్	98483 34435

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేలకొండపల్లి: కొత్తకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనునట్లు ట్రాన్స్‌కో ఏఈ సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు, ఇతరత్రా మరమ్మతులను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ ప్రకటనలో కోరారు.

సైదులు కుటుంబానికి టీడీపీ నాయకుల పరామర్శ

చెర్వుమాధారం(నేలకొండపల్లి): ఇటీవల మృతిచెందిన టీడీపీ నాయకుడు, చెర్వుమాధారం మాజీ సర్పంచ్ కనమర్లపూడి(దేవుడు)సైదులు కుటుంబాన్ని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య, టీడీపీ పాలేరు ఇన్‌చార్జ్ స్వర్ణకుమారి శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమంలో తెలుగు రైతు మండల అధ్యక్షుడు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి మల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు సీతారామారావు, ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

నేలకొండపల్లి: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రింట్, ఎలక్ట్రానిక్స్ మీడియా జర్నలిస్టులకు రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో శని, ఆదివారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరుగనున్న శిక్షణాతరగతులను జయప్రదం చేయాలని జర్నలిస్టుల సంఘం నాయకులు నర్సింహారావు, ఎన్.దానకర్ణ, రామదాసులు కోరారు.

టీమాస్ సభను జయప్రదం చేయండి: డీవైఎఫ్ఐ

తిరుమలాయపాలెం: ఖమ్మంలో ఈనెల 10న జరిగే టీమాస్‌ఫోరం సదస్సును జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె బషీరుద్దీన్ తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెంలో ఆయన మాట్లాడుతూ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే పోలీసులతో అక్రమంగా కేసులు పెడుతున్నారన్నారు. ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడటానికి 286 ప్రజాసంఘాలతో టీమాస్ ఫోరం ఏర్పాటు చేశారన్నారు. ఈనెల 10న ఖమ్మం జరిగేటీమాస్‌సదస్సును జరుగుతుందన్నారు. ఈసదస్సుకు జిల్లా నలుమూలలనుంచి ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఈకార్యక్రమంలో మాచర్ల రాజశేఖర్, నేర్సుల వెంకటేష్, వీరబాబు, రాయిండ్ల సుందరయ్య, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గులాబీ గూటికి బ్రహ్మయ్య?

నేలకొండపల్లి: ముజ్జుగూడెం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నం బ్రహ్మయ్య త్వరలోనే గులాబీ గూటికి చేరనున్నారు. బలమైన కాంగ్రెస్ నేతగా బ్రహ్మయ్యకు పేరుంది. గత కొన్ని నెలలుగా బ్రహ్మయ్య టీఆర్‌ఎస్‌లో చేరతారని ప్రచారం జరిగినప్పటికీ, ప్రచారాన్ని ఖండిస్తూ వచ్చిన బ్రహ్మయ్య ఇటీవల మంత్రి తుమ్మలతో సమావేశమై, పార్టీలో చేరికకు మార్గం సుగమం చేసుకునట్లు సమాచారం. పాలేరు ఉప ఎన్నిక సందర్భంలోనే బ్రహ్మయ్యను టీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించినప్పటికీ, మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డికి ప్రధాన అనుచరునిగా ఉన్న బ్రహ్మయ్య అప్పట్లో టీఆర్‌ఎస్ నాయకుల ఆహ్వానాన్ని తిరస్కరించారు. బ్రహ్మయ్యతో అనాసాగరానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకునితో పాటు మండలంలో కాంగ్రెస్ సర్పంచ్‌ల్లో మెజారిటీ వర్గం, ఎంపీటీసీలు బ్రహ్మయ్యను అనుసరిస్తారని ప్రచారం జరుగుతున్నది.

నేడు కాంగ్రెస్‌కు రాజీనామా!

బ్రహ్మయ్య టీఆర్‌ఎస్‌లో చేరటం దాదాపు ఖాయం కావటంతో శనివారం కాంగ్రెస్‌కి రాజీనామా ప్రకటించే అవకాశం ఉంది. ఈనెల తొమ్మిదిన నేలకొండపల్లిలో మంత్రి తుమ్మల సమక్షంలో బ్రహ్మయ్య తన అనుచరులతో టీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకోవటానికి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది.

పంటలపై పోషకాల పిచికారీపై
రైతులకు అవగాహన

మండ్రాజుపల్లి(నేలకొండపల్లి): ప్రస్తుతం మండలంలో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకోవటంలో శుక్రవారం మండ్రాజుపల్లిలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు సూరపనేని రామకృష్ణ అధ్యక్షతన జరిగిన అవగాహనా కార్యక్రమంలో కూసుమంచి ఏడీఏ బొంగరాల వాణి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో పత్తి, పెసర, కంది పంటలు నీటి ఎద్దడికి గురవుతున్నాయన్నారు. గ్రామానికి చెందిన రైతు పత్తి చేలో పిచికారీ చేయించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి నారాయణరావు, ఎంపీటీసీ సభ్యుడు సూరపనేని రామకృష్ణ, ఏఈఓలు దుర్గాభవాని, శిరీష, రైతులు లీలాప్రసాద్, దండా రాధాకృష్ణ, తాటికొండ కన్నయ్య, భాస్కర్‌రావు, పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ
దేవాలయం ప్రారంభం



జీళ్లచెరువు(కూసుమంచి): మండలంలోని జీళ్లచెరువులో నూతనంగా నిర్మించిన బంగారు మైసమ్మ ఆలయాన్ని శ్రావణ శుక్రవారం ఎంపీటీసీ సభ్యులు ఇంటూరి శేఖర్ ప్రారంభించారు. ఈసందర్భంగా మైసమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈప్రతిష్టాపనల్లో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పాలేరు పాతకాల్వ పరిశీంచిన ఎన్నెస్పీ ఎస్ఈ

కూసుమంచి: పాలేరు పాతకాల్వను సాగర్ ఎస్‌ఈ సాయిబాబ పరిశీలించారు. ఇటీవల రు.70 కోట్ల వ్యయంతో చేపట్టిన ఆధునికీకరణ పనులు పూర్తయిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో నూతనంగా ఎస్‌ఈ గా బాధ్యతలు చేపట్టిన సాయిబాబ పాతకాల్వ పనులను పరిశీలించారు. ప్రారంభోత్సవ పైలాన్ ను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఈఈ వెంకటేశ్వర్లును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డిఈ మన్మధరావు, ఏఈ రమేష్‌రెడ్డి ఉన్నారు.

బ్యాంకులో రైతుల పాస్‌పుస్తకాల తనిఖీ

నేలకొండపల్లి: సత్తుపల్లిలోని ఐఓబీలో బయటపడ్డ నకిలీ పాసుపుస్తకాలతో రుణాలు తీసుకున్న వైనంతో రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం నేలకొండపల్లి ఎస్బీఐలో తహసీల్దార్ సైదులు, ఎస్ఐ సుమన్ రుణాలు తీసుకున్న రైతుల పాసుపుస్తకాలను పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్వో కల్పన, వీఆర్యే నాగులమీరాలు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

భక్తిప్రపత్తులతో వరలక్ష్మీ పూజలు

కూసుమంచి: శ్రావణమాసం పురస్కరించుకుని శుక్రవారం వరలక్ష్మీ పూజలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సాంప్రదాయంగా వ్రతాలను ఆచరించారు. తమ సౌభాగ్యం కలకాలం నిలవాలని, దోషశిద్ధి, మోక్షం కలగాలని, సిరిసంపదలతో, సుఖశాంతులతో తూలతూగాలని అమ్మవారిని పూజించారు. లక్ష్మీదేవికి పసుపు, కుంకుమ, పూలతో ఘనంగా పూజించారు. దీంతో పండుగ వాతావరణం కనిపించింది.



వ్రతం చేస్తున్న మహిళలు

రెవెన్యు రికార్డులను సక్రమంగా నిర్వహించాలి: ఆర్డీవో

కూసుమంచి: రెవెన్యు రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తు సక్రమంగా నిర్వహించాలని ఖమ్మం ఆర్డీవో పూర్ణచంద్ర ఆదేశించారు. శుక్రవారం కూసుమంచి రెవిన్యు అకాడమీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన రికార్డులను తనిఖీ చేసిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. భూములన్నీ రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. పట్టాదారుల్లో, అనుభవదారుల కాలంలో భూమి కలిగిన రైతుల పేర్లనే నమోదు చేయాలని తెలిపారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఆర్ఐలు లక్ష్మణ్, నర్సమాంబ పాల్గొన్నారు.